# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 13-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:144 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## ట్రంప్ అధిక సుంకాలు..

అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై కొత్తగా సుంకాలు విధించినప్పటికీ, ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది.భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించిందని మంత్రి తెలిపారు.

## అత్యవసరమైతే తప్ప ప్రజలు
# బయటికి రావద్దు

### భారీ వర్షాలు.. జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన సీఎం

- టీజీఐసీసీసీలో అన్ని జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్
- కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశం
- విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలి
- వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని పనిచేయాలి
- ప్రాణ నష్టం, ఆస్తినష్టం, పశు సంపద నష్టం జరగకుండా చూడాలి



హైదరాబాద్: టీజీఐసీసీసీలో అన్ని జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని, వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని, అలాగే భారీ వర్షాల దృష్ట్యా అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్ లైన్ నంబర్లు ఏర్పాటు చేసి, సేవలకు వైద్యులను సిద్ధంగా ఉంచాలని ముఖ్యమంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని, కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

## బంగాళాఖాతంలో
# అల్పపీడనం..

- వాయుగుండంగా బలపడి తీరం దాటే అవకాశం
- ఏపీలో రానున్న ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు
- బుధవారం నుంచి శుక్రవారం వరకు అతిభారీ వర్ష సూచన
- నేడు 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక
- ఇప్పటికే పలు జిల్లాల్లో జోరుగా కురుస్తున్న వానలు



హైదరాబాద్,ఆగస్టు12,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో రేపు ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నేడు 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

## బండి సంజయ్‌కి కేటీఆర్
# లీగల్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేశారన్న కేటీఆర్
- కేంద్ర మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా మాట్లాడారని ఆగ్రహం
- రాజకీయ ఉనికి కోసం ఇలా దిగజారి మాట్లాడటం సరికాదన్న మాజీ మంత్రి
- బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్



హైదరాబాద్,ఆగస్టు12,(నిజం చెపుతాం) తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేశారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. కేంద్ర మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా మాట్లాడారని మండిపడ్డారు. ఒక ప్రజాప్రతినిధిపై ఇలా అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని కేటీఆర్ నిలదీశారు. రాజకీయ ఉనికి కోసం ఇలా దిగజారి మాట్లాడటం సరికాదన్నారు. తనకు బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులోనూ అసత్య ఆరోపణలు చేయకుండా ఉండాలని పేర్కొన్నారు.

## ఏపీ మెగా డీఎస్సీ తుది
# ఫలితాలు విడుదల

- మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రిక్రూట్‌మెంట్
- అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఫలితాలు
- ఈ మేరకు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి వెల్లడి




02

## జమ్మూకశ్మీర్‌లో 1508 మీటర్ల
# త్రివర్ణ పతాకంతో ర్యాలీ

### జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో తిరంగా ర్యాలీ

- 1508 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని ప్రదర్శించిన విద్యార్థులు
- వెల్కమ్ దోడా ఎంట్రీ గేటు నుంచి కమ్యూనిటీ హాల్ వరకు ర్యాలీ
- తిరంగా ర్యాలీ వీడియో నెట్టింట వైరల్



ఆగస్టు12,(నిజం చెపుతాం) జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో సోమవారం విద్యార్థులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 1508 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దోడా జిల్లా డిప్యూటీ కమీషనర్ హర్విందర్ సింగ్ నేతృత్వంలో ఈ మెగా తిరంగా ర్యాలీ జరిగింది. వెల్కమ్ దోడా ఎంట్రీ గేటు నుంచి కమ్యూనిటీ హాల్ వరకు భారీ త్రివర్ణ పతాకంతో ఈ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ దేశభక్తిని చాటుకుంటూ దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, నినాదాలు చేశారు.

## నాగార్జున సాగర్‌లో
# కృష్ణమ్మ పరవళ్ళు

### నాగార్జునసాగర్‌కు భారీ వరద.. 12 గేట్లు ఎత్తివేత..

- కృష్ణా నదిలో పెరిగిన వరద..
- మరోసారి శ్రీశైలం, నాగార్జున సాగర్ గేట్లు ఎత్తివేత..
- ఈ ఏడాది వరుసగా మూడోసారి శ్రీశైలం గేట్లు ఎత్తిన అధికారులు..



02

## మహారాష్ట్రలో సెక్స్ రాకెట్
# గుట్టురట్టు

### 12 ఏళ్ల బంగ్లాదేశ్ బాలికపై 200 మందికి పైగా అఘాయిత్యం

- బంగ్లాదేశ్ బాలిక దారుణ కథ
- బాలికను వ్యభిచార కూపంలోకి దింపిన మహిళ
- పది మందిని అరెస్ట్ చేసిన పోలీసులు



02

## ఖమ్మంలో పట్టపగలే
# అపార్ట్‌మెంట్‌లో చోరీ


### నగలు, నగదు అపహరణ

- ఖమ్మం పట్టణంలోని బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఘటన
- 'నెలనెలా వెన్నెల' నిర్వాహకుడు దేవేంద్ర నివాసంలో చోరీ
- క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్ బృందాలతో తనిఖీలు చేపట్టిన పోలీసులు



ఖమ్మం నగరంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో పగటిపూట దొంగతనం జరగడం స్థానికంగా కలకలం రేపుతోంది. బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లోని నాల్గవ అంతస్తులో చోటు చేసుకున్న ఈ ఘటనలో నగదు, నగలు అపహరణకు గురయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం, 'నెలనెలా.. వెన్నెల' సాంస్కృతిక సంస్థ నిర్వాహకుడు కె. దేవేంద్ర బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లోని నాల్గవ అంతస్తులో నివాసం ఉంటున్నారు.

## సింధు జలాలపై
# కవ్వింపు..




### యుద్ధానికి సిద్ధమన్న బిలావల్ భుట్టో

భారత్‌పై పాకిస్థాన్ మరోసారి కయ్యానికి కాలుదువ్వింది. ఆ దేశ రాజకీయ నాయకుడు, ఆర్మీ చీఫ్ వేర్వేరుగా తీవ్రస్థాయిలో యుద్ధ హెచ్చరికలు జారీ చేశారు. సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అవసరమైతే యుద్ధానికి కూడా సిద్ధమని హెచ్చరించారు.పాక్ ఆర్మీ చీఫ్ ఒక అడుగు ముందుకేసి అణుయుద్ధ ప్రస్తావన తీసుకురావడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది.సోమవారం సింధ్ ప్రావిన్స్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో మాట్లాడారు.

## వీధి కుక్కలపై సుప్రీంకోర్టు
# ఆదేశాలు

### రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం



02

- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వీధి కుక్కలన్నింటినీ తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశం
- ఇది క్రూరమైన, అవివేకమైన చర్య అంటూ వ్యతిరేకించిన రాహుల్ గాంధీ
- ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన సర్వోన్నత న్యాయస్థానం
- ఆదేశాలకు వ్యతిరేకంగా ఇండియా గేట్ వద్ద జంతు ప్రేమికుల ఆందోళన, అరెస్టులు

# ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఈ పరీక్షలు నిర్వహించారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి వెల్లడించారు. అభ్యర్థులు తమ ఫలితాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ %ష్ట్రజూ ం://ఖ జూ ఎ ం ఎ. ఖ జూ ఎ ట ం ం . అఅ %/లో చూడవచ్చు.అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియతో ఈ ఫలితాలను సిద్ధం చేశారు. ఫలితాలతో పాటు స్కోర్‌కార్డులు కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్‌లోకి వెళ్లి తుది ఫలితాలతో పాటు స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఫలితాలు తెలుసుకోండి ఇలా..అభ్యర్థులు ముందుగా %ష్ట్రజూం://ఖజూఎంఎ.ఖజూఎటంం.అఅ%/ వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. ఆ తర్వాత హోంపేజీలో కనిపించే మెగా డీఎస్సీ-2025 ఫలితాలు విడుదల అనే లింక్‌పై క్లిక్ చేయాలి. అప్పుడు క్యాండిడేట్ లాగిన్‌కు సంబంధించిన పాప్‌అప్ ఓపెన్ అవుతుంది. అందులో యూజర్ నేమ్ పాస్‌వర్డ్ ఎంటర్ చేసి సైన్ ఇన్ అవ్వాలి. అక్కడ స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందులో అభ్యర్థులు రాసిన మొత్తం పేపర్లు, సాధించిన మార్కులు, టెట్ మార్కులను పేర్కొంటూ క్వాలిఫైడ్/నాన్ క్వాలిఫైడ్ అనే వివరాలు ఉంటాయి.

# మహారాష్ట్రలో దారుణం.. 12 ఏళ్ల బంగ్లాదేశ్ బాలికపై 200 మందికి పైగా అఘాయిత్యం!

మహారాష్ట్రలో వెలుగు చూసిన దారుణం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. 12 ఏళ్ల బంగ్లాదేశ్ బాలికపై మూడు నెలల వ్యవధిలో 200 మందికి పైగా పురుషులు లైంగిక దాడికి పాల్పడ్డారు. మహారాష్ట్రలోని పాల్ఘడ్ జిల్లా, నైగావ్‌లో సెక్స్ రాకెట్ నుంచి ఆ బాలికకు విముక్తి కల్పించిన తర్వాత ఈ విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి.మీరా-భయందర్ వసాయి-విరార్ పోలీస్ విభాగంలోని మానవ అక్రమ రవాణా నిరోధక బృందం జులై 26న 'ఎక్సోడస్ రోడ్ ఇండియా ఫౌండేషన్', 'హార్మొనీ ఫౌండేషన్' అనే ఎన్జీవోల సహాయంతో ఓ వ్యభిచార గృహంపై దాడి చేసింది. ఈ ఆపరేషన్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన 12 ఏళ్ల బాలికను రక్షించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు 10 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల విచారణలో బాలిక చెప్పిన విషయాలు అధికారులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈ ఘటనపై హార్మొనీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అబ్రహం మథాయ్ మాట్లాడుతూ.. ఆ బాలికను మొదట గుజరాత్‌లోని నడియాద్‌కు తీసుకెళ్లారని, అక్కడ మూడు నెలలపాటు 200 మందికిపైగా ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారని, ఈ విషయాన్ని ఆ బాలిక వివరించిందని తెలిపారు.

# నాగార్జున సాగర్‌లో కృష్ణమ్మ పరవళ్ళు

నాగార్జునసాగర్ వైపు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుండటంతో%ూ% సాగర్ రిజర్వాయర్ నిండుకుండలా మారింది.. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్‌కు భారీగా ఇన్ ఫ్లో రావడంతో నీటిమట్టం గణనీయంగా పెరిగింది.. దీంతో సాగర్ ప్రాజెక్టు గేట్లను అధికారులు ఎత్తారు.. నాగార్జునసాగర్‌కు భారీగా వరద వస్తున్న నేపథ్యంలో 12 గేట్లను ఎత్తి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. క్రమంగా గేట్లను ఎత్తుతున్నారు. నాగర్జున సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.నాగార్జున సాగర్ ప్రాజెక్టుకుభారీగా వరద వస్తున్నది. దీంతో అధికారులు 12 గేట్లు 5 అడుగులమేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. అధికారులు.. ఇన్ ఫ్లో 1,38,093 క్యూసెక్కులుగా ఉండగా.. ఔట్ ఫ్లో 1,38,093 క్యూసెక్కులుగా ఉంది.. ప్రస్తుత నీటి మట్టం 589.40 అడుగులు కాగా.. పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు.. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు అయితే, ప్రస్తుత సామర్థ్యం 310.2522 టీఎంసీలుగా ఉంది.. అయితే, ఇప్పుడు శ్రీశైలం గేట్లు ఎత్తడంతో.. ఇన్‌ఫ్లో పెరుగుతుంది.. దాదాపు 1.73 లక్షల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండడంతో.. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో మరిన్ని గేట్లను ఎత్తేందుకు సిద్ధంగా ఉన్నారు అధికారులు..

# వీధి కుక్కలపై సుప్రీంకోర్టు ఆదేశాలు...

ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని వీధి కుక్కలన్నింటినీ వెంటనే పట్టుకుని షెల్టర్లకు తరలించాలంటూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆదేశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇది దశాబ్దాలుగా అనుసరిస్తున్న మానవతా, శాస్త్రీయ విధానాలకు తిరోగమనమని ఆయన మంగళవారం నాడు విమర్శించారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ఈ మూగజీవాలు తొలగించాల్సిన సమస్యలు కావు. అన్నింటినీ ఒకేసారి తరలించడం క్రూరమైన, అవివేకమైన చర్య. షెల్టర్లు, సంతాన నియంత్రణ (స్టెరిలైజేషన్), వ్యాక్సినేషన్, సామాజిక సంరక్షణ ద్వారా వీధులను సురక్షితంగా ఉంచవచ్చు. ప్రజల భద్రత, జంతు సంక్షేమం రెండూ సమాంతరంగా సాధ్యమే" అని ఆయన పేర్కొన్నారు.మరోవైపు, ప్రజల భద్రత, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై కుక్కల దాడుల గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు, సోమవారం ఈ ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పరిస్థితి తీవ్రంగా ఉందని వ్యాఖ్యానించింది. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్‌లోని మున్సిపల్ కార్పొరేషన్లు వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించింది. షెల్టర్లు లేనిచోట తక్షణమే నిర్మించి, 8 వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. కుక్కల తరలింపును అడ్డుకునే సంస్థలు లేదా వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

# అక్రమ అరెస్టులు దురదృష్టకరం

**- అక్రమ అరెస్టులను ఖండించిన దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏ. టి కృష్ణ**

డిండి ఆగస్టు 12, నిజంచెపుతాం:హైదరాబాద్ లోని పెద్దమ్మగుడి దగ్గర కుంకుమార్చనకు హిందూ సంఘాల పిలుపు మేరకు డిండి మండలంలోని వివిధ గ్రామలలో నుండి బయలుదేరుతున్నారనే సమాచారంతో ముందస్తుగా అరెస్టులు చేసి డిండి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్బంగా భారతీయ జనతా పార్టీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ అమనగంటి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెద్దమ్మగుడి దగ్గర కూల్చివేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగిందని, ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపు మేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టకరమని, భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేచ్ఛ




లేదని ఆరోపించారు. ఈ అరెస్ట్ అయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు సింకారు సైదాజీ. జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్. గాయల రాఘవేందర్. మాధామోని అమృత్. సాయి గౌడ్.తవిటి సందీప్. వావిళ్ల శ్రీశైలం. నల్లగాంతుల అనేష్. భూషిపాక సిద్దూ.తదితరులు ఉన్నారు.

# అక్రమ అరెస్టులు దురదృష్టకరం

**- రేవంత్ రెడ్డి పాలనలో హిందువులకు స్వేచ్ఛ లేదు -**

**- అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు -**

కోదాడ,ఆగస్టు 12 ( నిజం చెపుతాం)హైదరాబాద్ నగరంలోని పెద్దమ్మగుడి వద్ద కుంకుమ అర్చన కార్యక్రమానికి హిందూ సంఘాల పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కోదాడ బిజెపి నాయకులు బయలుదేరుతున్నారు అనే ముందస్తు సమాచారంతో అరెస్టు చేసి కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెద్దమ్మగుడి దగ్గర కూల్చివేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగింది , ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపుమేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టకరమణి భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేచ్ఛ లేదని బిజెపి నాయకులు ఆరోపించారు..ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి నాయకులు కోదాడ మండల అధ్యక్షుడు గాదరి పుల్లారావు,బీజేపీ జిల్లా నాయకులు మల్లెబోయిన వెంకటేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరగాని రాధాకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి బోయిన జ్ఞానేంద్ర, బిజెపి సీనియర్ నాయకులు భూమా శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ పండుగ సందర్భంగా ముందస్తు పర్యటన

**- : దైద రవీందర్**

నకిరేకల్ ఆగస్టు 12( నిజం చెపుతాం ) సోమవారం ఈ నెల 14 తేదీన జరిగే శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయం దగ్గర ఉన్న సమస్యలను,మరియు ఏర్పాట్లను పరిశీలించి మున్సిపల్ కమిషనర్ కి వివరించి సమస్యలను త్వరగా పూర్తి చేయాలని మరియు గుడికి అలంకరణ ,శివాలయం నుండి తాటికల్ రోడ్ వరకు రోడ్ మరమత్తులు, చేయమని సౌండ్ సిస్టమ్ అమర్చమని అలాగే %ాజ% కాలనీ లో ఉన్న ముత్యాలమ్మ దేవాలయం దగ్గర అడ్డుగా ఉన్న చెట్లను తొలగించమని , గుడికి తగు మరమత్తులు చేయమని కమిషనర్ గారిని కోరిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# స్పోర్ట్స్ డ్రెస్, ఐడి కార్డ్స్, షూస్, బెల్ట్ లు బహూకరించిన రమణారెడ్డి






వలిగొండ ఆగస్టు 12 (నిజం చెపుతాం) పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన బొడ్డు రమణారెడ్డి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ సెంటర్ పాఠశాల, ఎంపీపీఎస్ హరిజనవాడ పాఠశాలల విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్, షూస్, ఐడెంటి కార్డు, మరియు బెల్ట్ లు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. వెంకటరమణారెడ్డి గ్రామ ప్రభుత్వ పాఠశాలల మీద ప్రేమతో దాదాపు 3,00,000 రూపాయలు విలువగల మెటీరియల్ ఇప్పించడం జరిగింది. అదేవిధంగా సెంటర్ ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలకు కూడా విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్ షూస్, నోట్ బుక్స్, బెంచీలు, పెయింటింగ్ వేయించి గొప్ప దాతృత్వం చాటుకున్న వెంకటరమణారెడ్డికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ యువత, తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొడ్డు రమణారెడ్డి మాట్లాడుతూ సొంత ఊరుపై ఉన్న మమకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేయడం సంతోషంగా ఉందని, ముందు ముందు గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందంజలో ఉంటానని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలను కాపాడే క్రమంలో గ్రామంలోని పెద్దలు, యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉక్కుర్తి స్వామి, మాజీ పాల సంఘం చైర్మన్ బూడిద పాపయ్య, చెవ్వ వెంకటేశం, కలుకూరి శంకరయ్య, మాజీ వార్డ్ మెంబర్లు, పెద్దలు, యువత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో మంగళ గౌరీ వ్రతం చేస్తున్న మహిళలు.

నేరేడుచర్ల ఆగస్టు 12(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్లలోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం శ్రావణమాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతాన్ని జరుపుకున్నారు. ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో మొదట ఆంజనేయ స్వామి కి ప్రత్యేక అభిషేకాలు చేసి అనంతరం ఆలయమండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త రాచకొండ విజయ్ సహకారంతో ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను పరివేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పులిజాల వెంకటరమణారావు,ఉప్పల కృపాకర్, మా శెట్టి సైదయ్య, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, గెల్లి



లక్ష్మీనారాయణ, చింతకుంట్లపూర్ణ చంద్రారెడ్డి,శ్రీనివాసరావు,పొనుగోటిజంగారావు, కొణతం విజయలక్ష్మి, పొనుగోటిశోభ, తాటికొండ పూలమ్మ, పార్వతి, కందిబండ శోభ, గెల్లి చంద్రకళ, మౌనిక తదితరులు పాల్గొన్నారుం

# నేరేడుచర్ల- మిర్యాలగూడ ఆర్టీసీ టికెట్ల ధరలు పునః సమీక్షించాలి

**- సిపిఐ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.**

నేరేడుచర్ల, ఆగష్టు 12(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల- మిర్యాలగూడకు కేవలం 15 కిలోమీటర్ల దూరం కి వసూలు చేస్తున్న టికెట్ ధరలను పునః పరిశీలించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మిర్యాలగూడ డిపో మేనేజర్ కు మరియుఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో పట్టణ ప్రజా సంఘాలకు చెందిన నాయకులతో కలిసి ఆర్టిసి బస్సు ముందునిలబడి నిరసన తెలియజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడకు 15 కిలోమీటర్ల దూరంకి పల్లె వెలుగు బస్సు చార్జీ 50 రూపాయలుగా, ఎక్స్ప్రెస్ చార్జీ 60 రూపాయలుగా డీలక్స్ చార్జీ 70 రూపాయలుగా లగ్జరీ బస్సు చార్జి 95 రూపాయలుగా వసూలు చేస్తున్నారని అదే నేరేడుచర్ల నుంచి కోదాడకు 35 కిలోమీటర్ల దూరంకి కేవలం 40 రూపాయలు చార్జి మాత్రమే వసూలు చేస్తున్నారని ఇది ఎక్కడ విడ్డూరమని ఆయన ప్రశ్నించారు.తక్షణమే




ఆర్టీసీ ఎండి సజ్జనార్ జోక్యం చేసుకొని టిక్కెట్ల ధరలను పరిశీలన చేసి నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడకు 30 రూపాయలు చార్జీ మాత్రమే వసూలు చేయాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు గాను పురుషులపై ఇంత భారం మోపడం సమంజసం కాదని మహిళల ఉచిత ప్రయాణం వల్ల బస్సులో కూడా పురుషులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉచిత ప్రయాణం చేసే వారు సీట్లలో కూర్చుంటే టికెట్ కొన్నవారు నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని అందుకొరకు లేడీస్ స్పెషల్ బస్సులు వేయాలని ఆ బస్సులోనే ఉచిత ప్రయాణం కొనసాగేలా చూడాలని ఆయన అన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు రాపోలు నవీన్ నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సామాజిక కార్యకర్త యారవ సురేష్ తక్కెళ్ళ నాగార్జున రామ్ సైదులు ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ , ఎస్.కె నాగుల్ మీరా బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

# గ్రంథాలయ పుస్తక పఠన ప్రాధాన్యత పట్ల విద్యార్థులకు అవగాహన...

**- జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో**

నేరేడుచర్ల, ఆగస్టు 12( నిజం చెపుతాం న్యూస్): జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా మంగళవారంపీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు పాఠశాల గ్రంథాలయమును మామిడి తోరణాలు రంగు కాగితాలతో అలంకరించి కొత్త పుస్తకాలను ప్రదర్శిస్తూ విద్యార్థులను గ్రంథాలయ పుస్తకపఠన ప్రాధాన్యతపట్ల అవగాహన కల్పించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల విజ్ఞాన సముపార్జనలో పాఠశాల గ్రంధాలయానిది ప్రత్యేకస్థానం అని విద్యార్థులు పాఠశాల గ్రంధాలయాన్ని సద్వినియోగపరచుకొని విజ్ఞాన సమర్ధనలో ముందుండాలని కోరుతూ, ప్రస్తుతం సమాజంలో పఠనాసక్తి ప్రశ్నార్థకంగా మారిందని వ్యక్తి మానసిక వికాసానికి ఇది మంచిది కాదని, గ్రంథాలయాలకు పూర్వ వైభవం కల్పించి పఠనాభిరుచి పెంపొందించే కార్యక్రమాలు జరగాలని



కోరారు కార్యక్రమంలో భాషోపాధ్యాయులు టి రామ్మూర్తి బికోజి బాలు రషీద్ నరసింహారావు అఫ్రూన్ ఎన్ వి పి వీరబాబు శౌరి జానకిరాములు వెంకటేశ్వరరావు కొణతం వెంకట్ రెడ్డి అన్నపూర్ణ ఏం సైదులు మాధవి భానుమతి జానయ్య శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు నగేష్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ఘనంగాసీతారాం ఏచూరి 73వ జయంతి

హుజూర్ నగర్ ఆగస్టు 12 నిజం చెపుతాం న్యూస్ సీతారాం ఏచూరి జయంతిసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్‌లి హుజూర్నగర్ , మంగళవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతున్న మండల కార్యదర్శి పోసన బోయిన. హుస్సేన్(జ. 1952, ఆగస్టు 12) కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి.ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్ట్ యోధుడు. భారత కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్బ్యూరోకు (మార్క్సిస్ట్) సీతారాం ఏచూరీ, 1952లో మద్రాసులో స్థిరపడిన తెలుగు కుటుంబంలో జన్మించారు ఈయన తండ్రి ఏచూరి సర్వేశ్వర సోమయాజి, తల్లి ఏచూరి కల్పకం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మోహన్ కందామేనల్లుడు. ఈయన తల్లి కల్పకం, మోహన్ కందా సోదరి మరియు ప్రముఖ సంఘసంస్కర్త దుర్గాబాయి దేశ్‌ముఖ్శిష్యురాలు. సీతారాం విద్యాభ్యాసమంతా దిల్లీలోనే సాగింది. దిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించారు. సీబీఎస్ఈ పరీక్షలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టయ్యారు. ఫలితంగా జేఎన్‌యూలో పీ.హెచ్.డీ లో చేరినా, డాక్టరేటు పూర్తి చేయలేకపోయారు. మండల వ్యాప్తంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక పోవడం మూలాన గ్రామాలలో అధికారులు



గ్రామాలను చూస్తున్నారు కానీ నిధులు లేక గ్రామాలలో రోడ్లు ,డ్రైనేజీ లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు గ్రామాలలో ప్రవహిస్తున్న మురికి నీరు. రోగాల పాలవుతున్న ప్రజలు. పట్టించుకోని పాలకులు, అధికారులు సమస్యలను పరిష్కరించాలని అన్నారు గ్రామాలలో వారు. కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వార్డులలో రోడ్లు లేక డ్రైనేజీలు లేక వర్షాకాలంలో ఇళ్లలో మురికి నీరంతా ప్రవహిస్తున్నది. దీనివలన దోమలు పెరిగి జ్వరాలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన వీరి బ్రతుకులు మారడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వార్డులలో రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం పార్టీ కోరుతూ ఉన్నది ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యు లు తంగేళ్ల వెంకటచంద్ర మాడూరి నరసింహ చారి తంగెళ్ల గోపరాజు శాఖమూరి శశికళ కట్టా కృష్ణారావు పారుపల్లి శ్రీనివాస్ బిందు వెంకటేశ్వర్లు నూకల అంజయ్య కట్ట గోపాలరావు సాధినేని అన్నపూర్ణ నంది మల్లేశ్వరి ఉద గిరి. దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ జాతరకు రావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికిఆహ్వానం

హుజూర్ నగర్ ఆగస్టు 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ లో ఈ నెల 17 18 22 తేదీలలో జరగనున్న ముత్యాలమ్మ జాతరకు రావాలని కోరుతూ మంగళవారం హుజూర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటి పారుదల ఫౌరసరరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ముత్యాలమ్మ జాతర నిర్వహణ కమిటీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... హుజూర్ నగర్ లో జరిగే ముత్యాలమ్మ జాతరకు తప్పక వస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర నిర్వహణ కమిటీ సభ్యులు తండు ప్రసాద్ కంచర్ల అరవిందరెడ్డి వేముల నర్సయ్య, బెల్లంకొండ అమర్,పశ్య శ్రీనివాసరెడ్డి రామిశెట్టి రాము పేరం నర్సింహ చింతకాయల శేఖర్ లు పాల్గొన్నారు



## అర్ధరాత్రి 2 గంటలకు అక్రమ అరెస్ట్ - ప్రజాస్వామ్యంపై దాడి!

అంబర్పేట్: జూలై 12( నిజం చెబుతాం )బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద "మా గుడి మాకు కావాలి" అంటూ శాంతియుత నిరసన చేపట్టనున్నామని ప్రకటించగానే, పోలీసులు అర్ధరాత్రి పూట ఇంటి వద్దకే చేరుకొని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ని బీజేవైఎం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మనోజ్ యాదవ్ ను అక్రమంగా అరెస్ట్ చేశారు...రాత్రి వేళల్లో ఇళ్లలోకి చొరబడి బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేయడం పోలీసుల తీరును బహిర్గతం చేస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు %-% ప్రజాస్వామ్య హక్కులపై నేరుగా దాడి. భయపెట్టే ప్రయత్నాలు మాకు భయం కలిగించవు. మా గుడి కోసం, మా హక్కుల కోసం, బీజేవైఎం మరింత బలంగా పోరాటం కొనసాగిస్తుంది.... బంజారా హిల్స్ లో ప్రభుత్వం కూల్చివేసబడిన



పెద్దమ్మ టెంపుల్ ని వెంటనే పునర్ నిర్మించాలని లేనియెడల బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తాం అని హెచ్చరిస్తున్నాం

# మండల విద్యాధికారి బాలాజీ ప్రాథమిక పాఠశాల జాజాపూర్ సందర్శన

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 12 ( నిజం చెపుతాం) మంగళవారము ప్రాథమిక పాఠశాల జాజాపూర్ మండల విద్యాధికారి బాలాజీ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది విద్యార్థులకు రుచికరమైనటువంటి భోజనం అందించాలని పరిశుభ్రంగా పాత్రలను కడగాలని విద్యార్థులకు మెన్ ప్రకారము చేయాలని బియ్యాన్ని నీటితో ఎక్కువసార్లు కడిగి ఉండాలని కూరగాయలు మరియు ఆకుకూరలు ఎక్కువగా ఉపయోగించాలని తెలియజేశారు ఉపాధ్యాయుల హాజరు మధ్యాహ్న భోజనం యొక్క వివరాలు విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ ఎమ్మార్సీ కంప్యూటర్ ఆపరేటర్ నారాయణ విశ్వనాథ్ పాల్గొన్నారు



# భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం అందించాలి

**- కాడెద్దులతో పాదయాత్ర చేసిన భూ నిర్వాసితులు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 12 (నిజం చెపుతాం)మక్తల్ నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధరకనుగుణంగా పరిహారం అందించాలని కోరుతు సోమవారం రోజు పేరపల్ల గ్రామం నుంచి నారాయణపేట మండల తాహాసిల్దార్ కార్యాలయంకు కాడెద్దులతో పాదయాత్ర ద్వారా చేరుకున్నారు. భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామరెడ్డి ,జిల్లా అధ్యక్షులు మచ్చేందర్ ,టిఆర్ఎస్ నేతలు అమ్మకోల శ్రీనివాస్ రెడ్డి ,వేపూరు రాములు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,ప్రజాపంథా మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ నేతృత్వం వహించారు.బహిరంగ మార్కెట్ ధర కనుగునంగా భూ నిర్వాసితులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు పక్కల ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ గారి అసెంబ్లీ నియోజక వర్గం లగచర్లలో 20 లక్షలు భువనగిరిలో గంధ మల్ల ప్రాజెక్టులో నిర్వాసితులకు 24 లక్షలు ఎకరాకు 24 లక్షలు అందించగా ..మాకు మాత్రం కేవలం 14 లక్షల రూపాయలు అందిస్తామని ప్రకటించడం దారుణమని విమర్శించారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే పాలమూరు రైతుకు మేలు జరగాలి కానీ ఆచరణలో అన్యాయమే జరుగుతుందని విమర్శించారు ప్రాజెక్టు నిర్మాణం కోసం 4300 కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వము నిర్వాసితులను ఆదుకునేందుకు 1000 కోట్లు కేటాయించి భూనిర్వాసితులను సంతృప్తి పరచవచ్చని తెలిపారు. గత 30 రోజులుగా రిలే దీక్షలు, , కలెక్టరేట్ ముట్టడి ,మండల కార్యాలయాలు ముట్టడి చేస్తూ భూ నిర్వాసితులు ఆందోళనలో చెస్తుంటె ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరమని , ప్రభుత్వం యొక్క మొండి వైఖరి వీడాలని వక్తలు డిమాండ్ చేశారు. కాడేద్దులతో పాదయాత్ర వచ్చిన భూ నిర్వాసితుల లు జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారి మీదుగా మండల తహశీల్దార్



కార్యాలయం చేరుకోగా..మండల తహశీల్దార్ కార్యాలయం గేటు మూసి ఉండగా పెద్ద ఎత్తున ఆందోళన చేశారు మేము ఆఫీస్ దగ్గరికి వచ్చి మిమ్మల్ని కల్సి వినతిపత్రం ఇస్తామని భూనిర్వసితులు కోరగా తాహాసిల్దార్ అమరేంద్ర కృష్ణ గేటు దగ్గరకు వచ్చి వినతి పత్రం ఇవ్వాలని కోరగా భూనిర్వసితులు వినలేదు.మీము కార్యాలయం చేరుకొని అందజేస్తామన్నారు. భూ నిర్వాసితులు పెద్దపెట్టున పట్టు పట్టడంతో గేటు తాళం తెరిచి తాసిల్దార్ కార్యాలయం దగ్గరికి చేరుకునేందుకు అవకాశం కల్పించారు. ఆ తర్వాత తాసిల్దార్ కార్యాలయం ముందు కూర్చొని పెద్ద ఎత్తున ధర్నా చేశారు అనంతరం నిర్వాసితుల సమస్యలపై తాసిల్దార్ అమరేంద్ర కృష్ణకు వినతిపత్రం అందజేసారు . భూ రికార్డులలో అనేక తప్పులు ఉన్నాయ వాటిని సరి చేయకుండా కాలువ చెక్కులు అందజేయడం కారణంగా నిజమైన రైతుల నష్టపోతున్నారని అన్నారు. ఇది విన్న తహసిల్దార్ సమస్యను నా దృష్టికి తీసుకొని రండి ఏమన్నా రికార్డుల పరంగా పొరపాటు ఉంటే సరి చేస్తామని తెలిపారు. ఇక ఈ ధర్నా కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నేతలు ధర్మరాజు గౌడ్, కురువ హనుమంతు సింగారం, లక్ష్మీకాంత్ జాజాపూర్, పెరపల్ల భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు భీమప్ప ఆంజనేయులు అంజప్ప హనుమంతు ,రైతుసంఘం జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప, బొమ్మనపాడు బాల్ రామ్ యస్ ఫ్ ఐ నాయకులు నరహరి పవన్,మల్లేష్, తదితరులతోపాటు 100 మంది రైతులు ఉన్నారు

# కేసీఆర్ పాలనలో పచ్చగా మారిన పల్లెలు నేడు కాంగ్రెస్ పాలనలో అధ్వానంగా మారాయి.





**- .బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

నేరడిగొండ ఆగస్టు 12,(నిజం చెపుతాం) నేరడిగొండ మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటినా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నాడు బి ఆర్ స్ హయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయం లో పచ్చగా మారిన పల్లెలు నేడు కాంగ్రెస్ పాలనలో ఎడారిగా మారుతున్నాయి అని అన్నారు. ప్రజలు పల్లెలలో దోమల బెడదతో మలేరియా,చికెంన్ గున్యా, విష జ్వరతో మళ్ళీ మంచానికి పరిమితం అవుతున్నారు గత కెసీఆర్ హయంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు ఉండేవి గ్రామలు పచ్చదనం పరిశుభ్రతతో కళ కళలాడేవి ఇప్పుడు ఉన్న పరిస్థితి ఎక్కడ చూసినా విష జరాలు ఎండిపోయిన పల్లె ప్రకృతి వనలు మురుగున పడ్డ గ్రామపంచాయతీ పాలనలె ఉన్నాయి అని అన్నారు ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి,పాలనపై నిబద్ధత ఉంటే హామీ ఇచ్చిన విధంగా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి, గత రబీ కాలం నాటి రైతు బందు రైతులకు వేసి,ఆరు గ్యారంటీలు అమలు చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అల్లూరి శివ రెడ్డి,మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,అనిల్ అన్న యువ సైన్యం అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, విడిసి అధ్యక్షలు రవీందర్ రెడ్డి,ఆదిముల్లా భూషణ్,ప్రతాప్ సింగ్,సురేందర్ రాథోడ్,గులాబ్ సింగ్,సంతోష్ సింగ్,మరియూ వివిధ గ్రామాల సర్పంచులు బి ఆర్ స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకెపి సీసీలు కవిత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పొలాల పండగ ఏర్పాట్ల పరిశీలన



**- తాంసీ లో అధికారికంగా పొలాల పండగ**
**- సంస్కృతి సంప్రదాయలతో నిర్వహన**
**- అన్ని శాఖల సమాన్వయం తో విజవంతం చెయ్యాలి**
**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

నియోజకవర్గ ప్రతినిది ప్రేమేందర్ ఆగస్టు 12 ( నిజం చెపుతాం): తాంసీ మండల కేంద్రం లో అధికారికంగా పొలాల పండుగ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించరు జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం తాంసి మండలంలో ఈ నెల 23 న "పొలాల పండుగ" సందర్భంగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబధిత అధికారులు గ్రామస్తులతో కలసి మంగళవారం పరిశీలించారు జిల్లా యంత్రాంగం టూరిజం శాఖ, డిఆర్డిఓ డిపిఓ డిస్టిక్ అగ్రికల్చర్ , డిస్టిక్ హార్టికల్చర్ శాఖల సమన్వయంతో పనిచేసి పొలాల పండగ ను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు ఈ పండగ కు సంబంధించి ఆద్యకళా ఎన్జిఓ స్టేట్ టీం అధ్యక్షులు జయదీర్ తిరుమలరావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పండగ నిర్వహన ఇతర అంశాల మీద సలహాలు ఇవ్వడం ఇచ్చారు పండుగకు సంబంధించి ఏర్పాటు చేసిన డేమో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రొఫెసర్ తిరుమల రావు తో కలసి తిలకించారు స్థానిక అధికారులు, గ్రామస్తులతో ఏర్పాట్ల ప్రగతి పై సమీక్షించారు పండుగ సందర్భంగా పర్యాటకులకు అందించబోయే సాంస్కృతిక కార్యక్రమాలు.భద్రతా ఏర్పాట్లు పారిశుధ్య పరిస్థితులు మొదలైన అంశాల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పొలాల పండుగ సంస్కృతి సంప్రదాయాలతో ఈ పండుగ ను ఘనంగా నిర్వహించుకుంటారని "పొలాల పండుగ మన సంస్కృతిని వ్యవసాయాన్నీ ప్రతిబింబించే ప్రత్యేక కార్యక్రమం అని అన్నారు ఈ వేడుక రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా అన్ని ఏర్పాట్లూ సమర్థవంతంగా ఉండాలి" అని పేర్కొన్నారు పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు హస్తకళల ప్రదర్శనలు తినుబండారాల స్టాళ్లు జానపద నృత్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు మత్తడివాగులో పూడిక తీసిన తరువాత నీరు పుష్కలంగా వస్తున్నాయని ఈ స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆన్నారుఈ కార్యక్రమంలో స్టేట్ టీమ్ ప్రొఫెసర్ తిరుమల రావు సంబధిత జిల్లా అధికారులు టూరిజం అధికారి రవి డీఆర్డీఏ రవీందర్ డీపీవో రమేష్ సిపివో ప్రత్యేక అధికారి ఎంఆర్ ఓ లక్ష్మీ ఎంపిడిఓ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నియోజకవర్గ ప్రతినిధి ప్రేమేందర్ ఆగస్టు 12 ( నిజం చెపుతాం ): మంగళవారం తాంసి మండలం పొన్నారి లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు ఈ సందర్భంగా లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయి ఇప్పటి వరకు ఎంతఖర్చు చేశారు ఇసుక ఎక్కడి ఇటుకలను ఎక్కడి నుండి తెస్తున్నారు ఒక ట్రిప్ కు ఎంతఖర్చు అవుతుంది తదితర అంశాలపై లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భగా ఎంపీడీవో పంచాయితి సెక్రటరి లు ఇసుక ఎక్కడెక్కడ అవసరం ఉందో తెలుసుకొని ఇసుక అందుబాటులో ఉన్న చోట వారికి కూపన్ ఇచ్చి పంపించాలని ఇసుక ఉచితంగానే ఇస్తారని ట్రాన్స్పోర్ట్ చార్జీలు మాత్రం లబ్ధిదారులు మాత్రమే పెట్టుకోవాలని అన్నారు ఇందిరమ్మ ఇళ్ల కోసంఎవరైనా డబ్బులు అడిగితే తమకు తెలియజేయాలని అన్నారు ఇందిరమ్మ ఇళ్ల



ఆన్లైన్ నమోదును పరిశీలించి నెట్ వర్క్ స్లో గా ఉంటే ప్రాబ్లం సరిచేసుకోవాలని అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమర్వో లక్ష్మీ ఎంపీడీవో ఎంపీవో లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

# మణుగూరులో 21న జరిగే శాంతి ర్యాలీని జయప్రదం చేయండి.

**- అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మణుగూరు ఆగస్టు 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచ శాంతిని కాపాడాలని కోరుతూ ఈనెల 21 న అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మణుగూరులో నిర్వహించే శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో మణుగూరు స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా అండతో పాలస్తీనీయుల జాతి హననానికి పాల్పడుతూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగే విధంగా ఇజ్రాయిల్ వ్యవహరిస్తుందని ఆరోపించారు. అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటికే 60 వేల మంది పాలస్తీనీయులు ఇజ్రాయిల్ దాడులలో చంపబడ్డారని, వేలాది మంది క్షతగాత్రులయ్యారని అన్నారు. పాలస్తీనా ను పూర్తిగా ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి పాలస్తీనీయుల జాతి హననానికి ఇజ్రాయిల్ పాల్పడుతుందన్నారు. దానిలో భాగంగానే మందులు, ఆహారం అందకుండా చేసి అనారోగ్యాలు, ఆకలి చావులకు గురిచేస్తుందన్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు అనే తేడా లేకుండా విచక్షణ రహితంగా దాడులు చేస్తూ మారణ హెూమం సృష్టిస్తుందన్నారు. ఇది దుర్మార్గం అన్నారు. ఇజ్రాయిల్ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. తమ దేశ రక్షణ కోసం, జాతి రక్షణ కోసం పోరాడుతున్న పాలస్తీనాకు ప్రతి ఒక్కరు సంఘీభావం తెలపాలన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని,



ప్రపంచ శాంతిని కాపాడాలని, భారత్ పై అమెరికా బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న మణుగూరులో జరిగే శాంతి ర్యాలీలో విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, శాంతి కాముకులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయూలన్నారు. ర్యాలీ విజయవంతం కోసం పాలస్తీనా సంఘీభావ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, కూచిపూడి. బాబు, కుంట. లక్ష్మణ్, జక్కుల. రాజబాబు, సత్తరపల్లి. సాంబశివరావు, వై. పూర్ణచందర్ రావు, ఏ. చంద్రం, పి. కళ్యాణ్ బాబు, ఎండి. సిరాజ్ పాషా,ఎండి. రఫీ, జీవి. రంజిత్, ఆవుల. నరసింహారావు, డి. చెన్నకేశవులు, ఎం.నాగేశ్వరరావు, బొల్లం. రాజు, ఎస్కే. సర్వర్, బి. అప్పయ్య, వి. జానయ్య, సాగర్ యాదవ్, ఎండి. లియాకత్, బియాభాని, బీవీకేఆర్, ఎస్కే. కరీముల్లా బాబా, టి. రామకోటి, పి. లాలయ్య, కే. సత్యనారాయణ, యు. నరసింహారావు, కె.వెంకటేశ్వర్లు, వి. సురేష్, ఎండి. అమినుద్దీన్, ఏం.బిస్వాక్ తదితరులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్త పాటించాలి

ఇచ్చోడ ఆగస్టు 12,(నిజం చెపుతం) ఇచ్చోడ మండల కేంద్రంలోని ,బాదిగూడ, ధాబా(కే) గ్రామాల లో యందు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. డాక్టరు ప్రశాంత్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గ జ్వరములను జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు.అలాగే మందులు పంపిణీ చేస్తూ రక్తపోటు (బీపీ) మధుమేహం(షుగర్) వ్యాధులను గుర్తించి మందులు సరైన టైంలో వేసుకోవాలని చెప్పారు.గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం తో పాటు వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు. అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు .ఈ



కార్యక్రమంలో ప్రశాంత్ ఎం ఎల్ హెచ్ పి, ఉత్త%శీ%(హెల్త్ సూపర్వైజర్) రాథోడ్ కైలాష్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్) వసంత్ సుభాష్ ,బ్రీడింగ్ చెక్కర్స్,ఆశ వర్కారు ,కార్యకర్తలు తది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన, శుభ్రమైన విద్యావాతావరణం కల్పించడమే లక్ష్యం అని అందుకోసం ప్రతి పనిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ పాఠశాల ప్రవేశ ద్వారం నుండి డైనింగ్ హాల్ వరకు, అక్కడి



నుండి వసతిగృహం వరకు విద్యార్థులు సులభంగా, సురక్షితంగా నడవడానికి అనువుగా పాదచార మార్గం (పాత్వే) నిర్మాణానికి

# పాఠశాల కు నగదు విరాళం

తలమడుగు ఆగస్టు 12 ( నిజం చెపుతాం ప్రతినిధి ): చదువు ద్వారా నే మనిషి మహోన్నత్తుడుగా మారుతాడని తలమడుగు మండల బీజేపీ అధ్యక్షులు నక్క ధనుంజయ్ అన్నారు మంగళవారం రూయ్యడీ గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు 8000 వేల రూపాయలను విరాళంగా అందించారు సమగ్రభివృద్ధి లో భాగంగా విద్యార్థులకు అవసరం అయినా స్పోర్ట్స్ యూనిఫామ్ కోసం అందించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు




# జగదీష్ కాలనీ శివారు ఎల్బీజీ నగర్ లో మంచినీటి సమస్య పరిష్కరించండి

**గ్రామపంచాయతీ ఈవో కు సిపిఎం వినతి...**

భద్రాచలం ఆగస్టు 12 నిజం చెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ శివారు ఎల్ బి జి నగర్ కాలనీలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈ.వో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించడం జరిగింది. వినతి పత్రం స్వీకరించిన ఈ.వో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ గత పది నెలలుగా జగదీష్ కాలనీ శివారు ఎల్. బి. జి నగర్ లో మంచినీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరారు. గత పది నెలల క్రితం గ్రామపంచాయతీ డిపార్ట్మెంట్ వారు డ్రైనేజీ నిర్మాణం సందర్భంగా మంచినీరు పైపులను తొలగించారని నాటి నుండి నేటి వరకు స్కీము వాటర్, మిషన్ భగీరథ గోదావరి నీళు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిర్మించిన డ్రైనేజీ పై పెద్ద సైజు బిల్లలు వేశారని దానికి సమానంగా సి సి



రోడ్డు పోస్తామని చెప్పి నేటికీ పోయకపోవడంతో అంబులెన్సులు, ఆటోలు రాక ఇబ్బంది పడుతున్నారని తక్షణం సీసీ రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అంబోజీ రత్నం,పార్టీ సభ్యులు బుయ్యని సౌభాగ్యం, స్థానికులు మారెళ్ళ అనసూర్య, బయ్యర్ల వెంకటరమణ, ఝాన్సీ, ఏనిక శిరీష, కాటిబోయిన భవాని ఏనిక రాణి బి రమణ, చంద్రమ్మ,తిరుపతమ్మ, జానకి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం మండలంలో తాలిపేరు పూడిక పనులు పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం ఆగస్టు 12(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలంలోనివీరభద్రారం,నడికుడిగ్రామాలలో తాలిపేరు కాలువలో తూటికడలు, గుర్రపు డెక్క మొక్కలు, పూడిక పనులు పరిశీలించి, ఇరిగేషన్ అధికారులుడిఈ,ఏ.ఈ. జే ఈ.లను, పూడిక పనులను సత్వరమే పూర్తి చేసి, రైతులకు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. పూడిక పనులకు బడ్జెట్ సరిపడకపోతే, జిల్లా మంత్రివర్యులతో మాట్లాడి నిధులు తీసుకొస్తానని ఆయన అన్నారు. కాలువ పూడిక పనులు పరిశీలించి వస్తుండగా రైతులు పొలాలలో వరి నాట్లు వేస్తుండగా నాటు వేసే కూలీలతో పాటు ఎమ్మెల్యే, కూడా వరి నాటు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# జిసిసి కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్

**- విధులలో అలసత్వం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు...**

**- గిరిజనుల అభివృద్ధికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.**

**- తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక్ తిరుపతి...**

భద్రాచలం ఆగస్టు 12 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని జిసిసి కార్యాలయం, జిసిసి స్టాక్ నిల్వచేసే గోడౌన్ లను తెలంగాణ రాష్ట్ర జిసిసి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో జిసిసి కార్యాలయం అనేది పక్షపాతం లేకుండా పని చేయాలని ఎటువంటి అవకతవకలు, జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి గిరిజన సహకార సంస్థకు ఎంత స్టాక్ వచ్చింది, అది ఎంత సప్లై చేశారనే విషయంలో అధికారులు స్పష్టంగా ఉండాలని, రికార్డులన్నీ కరెక్ట్ గా మెయింటెనెన్స్ చేయాలన్నారు. జిసిసి కార్యాలయంలోని ఆయన రికార్డులను పరిశీలించారు. భద్రాచలం జిసిసి ఆధ్వర్యంలో నడుపుతున్న పెట్రోల్ బంకుల నుంచి వచ్చే ఆదాయం కానీ, జిసిసికి వచ్చిన ఆదాయ, వ్యయాలలో అవకతవకలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన



సహకార సంస్థను భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థకు ఏది అవసరమైన చేస్తున్నారని, జిసిసి లో పనిచేసే ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు అందిస్తున్నామని ఆయన హర్షం వ్యక్తం చేశారు, జిసిసి లో పనిచేసే ప్రతి ఒక్క అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి పనిచేయాలని గిరిజన ప్రజల అభ్యున్నత కోసం ప్రభుత్వం ప్రజలకు సరఫరా చేసే సరుకుల విషయంలో, ప్రభుత్వ పథకాల విషయంలో సక్రమంగా అర్హులకు అందే విధంగా కృషి చేయాలన్నారు. పనిలో అలసత్వం వహిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# నాలుగు బంగారు పతకాలు సాధించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడుని అభినందించిన ఎమ్మెల్యే

భద్రాచలం ఆగస్టు 12(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుంచి 7 వరకు జరిగిన జాతీయస్థాయి మాస్టర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు ను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 73 సంవత్సరాల వయస్సు మాత్రమే కాకుండా బైపాస్ సర్జరీ అయినప్పటికీ లెక్కచేయకుండా సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి మరియు ఇంటెన్సివ్ ట్రైనర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ల కటోర శిక్షణలో ఆరు నెలల అనతి కాలంలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో నాలుగు బంగారు పతకాలు సాధించి అక్టోబర్ నెలలో సౌత్ ఆఫ్రికా లో జరిగే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించడం జరిగింది. అంతేకాకుండా పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా చరిత్రలో ఒక బైపాస్ సర్జరీ జరిగిన వ్యక్తి జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకాలు సాధించిన దాఖలాలు లేవు. ఇది ఒక మెడికల్ మిరాకిల్ అని ఈ సందర్భంగా తెలియజేసి ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, దగ్గరకు తీసుకెళ్తానని చెప్పడం జరిగింది.



అంతేకాకుండా గెలుపొందిన డివి శంకరరావును మాత్రమే కాకుండా, జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, మరో ఇంటెన్సివ్ ట్రైలర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి, ఎండి నవాబ్ రసమళ్ళ రాము, మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఉప్పల్ రహదారి పనులపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

**- రేపటి నుంచే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశం**
**- ఫలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ**
**- సీఎంకు, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 13 (నిజం చెపుతాం) ఉప్పల్ లో ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం కానుంది. గుంతలు పడ్డ రహదారితో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనుల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకోవడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించిందిరేపటి నుంచే రోడ్డు పనులను సమన్వయంతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, జీహెచ్ఎంసి అధికారులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ రోడ్ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. వీరిద్దరూ కూడా సానుకూలంగా స్పందించారు పరమేశ్వర్‌రెడ్డి సోమవారమే ఈ రోడ్డును జీహెచ్ఎంసీకి అప్పగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరడంతో సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. మంత్రి వెంకటరెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ రహదారిని నిర్మించేందుకు ఒకే చెప్పారు మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి ఆర్ అండ్ బీ చీఫ్ ధర్మారెడ్డిని సైతం కలిసి ఉప్పల్ రోడ్డు విషయాన్ని వివరించారు. ఎలివేటెడ్ కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనులను వెంటనే చపట్టాలని కోరారు. దీంతో ధర్మారెడ్డి సైతం పనులను చేపట్టేందుకు ఒకే చెప్పారు.అసలు నేపథ్యం ఇది.ఉప్పల్ –నారపల్లి మధ్యలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారింది. వర్షాకాలంలో వరద, బురద.. వేసవిలో దుమ్ము చెలరేగుతుంది ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బీ కంట్రోల్‌లో ఉంది. ఏదైనా రోడ్డు అభివృద్ధి, మరమ్మతు పనులనే ఈ రెండు విభాగాలే చేపట్టాలి. ఉప్పల్‌లో ఈ రెండు విభాగాలు ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో రహదారి పరిస్థితి దుర్భరంగా ఉంది ఇదే విషయాన్ని ముందుగా పరమేశ్వర్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్ నుంచి ఎన్ఓసీ తీసుకొని ఈ పనులను జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు మంత్రి సానుకూలంగా స్పందించడమే కాకుండా వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు ఆర్ అండ్ బీ ఉన్నతాధికారి ధర్మారెడ్డికి మంత్రి ఇదే విషయాన్ని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. పరమేశ్వర్‌రెడ్డి చూపిన చిన్న చొరవతో లక్షలాది మంది కష్టాలు తీరనున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది.

## ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది ఏనుగు సుదర్శన్ రెడ్డి





**- రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోకపోతే విద్యార్థుల బాగోగులు ఎవరు చూసుకోవాలి**
**- విద్యార్థులకు ఓటు హక్కు లేదని పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి దీనిపై వెంటనే స్పందించాలంటున్నా సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 13 (నిజం చెపుతాం) మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ లో జిల్లా పరిషత్ పాఠశాల వద్ద గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గేటు ముందు మురికి నీరు నిలవడంతో విద్యార్థులకు సమస్యగా మారిన మురికి నీరు ప్రభుత్వం అధికారులు ఏ ఒక్కరు పట్టించుకోకపోవడంతో సోషల్ మీడియా ద్వారా సమస్యలను తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి పాఠశాలకు చేరుకొని అక్కడ పరిశీలించగా దోమలతో పెద్ద మురికి నీటి మడుగు గా మారినా స్కూల్లో పారుతున్న మురికి నీటిని చూసిన సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి అక్కడ స్థానిక బిజెపి నాయకులతో తనవంతుగా శ్రమదానం చేశారు బ్లీచింగ్ పౌడర్ తెప్పించి తన స్వయంగా మురికి నీటిలో దిగి సమస్య కొంతైనా తగ్గించాలని ఉద్దేశంతో మురికినీటిలో బీచింగ్ పౌడర్ చల్లారు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి శాశ్వత పరిష్కారం చేయాలని తెలియజేశారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గానీ స్థానిక ఎమ్మెల్యే కానీ ఇక్కడ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం దీనివల్ల విద్యార్థులకు లేనిపోని రోగాలు వస్తాయని విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్న స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి విద్యార్థులకు ఓటు బ్యాంకు ఎలాగో ఉండదు కదా అని సమస్యను పట్టించుకోవడంలేదు కానీ తాను మాత్రం జవహర్ నగర్ నా గుండెకాయ అని చెప్పుకొని తిరుగుతాడు ఎలక్షన్ వచ్చినప్పుడు డబ్బులు పడేస్తే ఓట్లు వస్తాయని ఉద్దేశంతో ఎటువంటి సమస్యను పట్టించుకోకపోవడం ప్రజలపై ఇంత నిర్లక్ష్యం దొరిణి ఎందుకు ఇప్పటికైనా ప్రజల సమస్యలు తీర్చాలంటూ లేదంటే ప్రజలు తిరగబడే రోజులు ఎంతో కాలం లేదని అన్నారు ఈ సమస్యపై స్థానిక బిజెపి నాయకులు రంగుల శంకర్ నేత, కుర్ర పుణ్యరాజు, మరాటి బాబు,వేపుల సన్నీ,ముచ్చర్ల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, కోమాకుల రాజు, లక్ష్మీరెడ్డి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు హౌస్ అరెస్ట్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 13 ( నిజం చెపుతాం)బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి అక్రమ కూల్చివేతకు నిరసనగా మహిళా సంఘాలు "చలో పెద్దమ్మ గుడి" సామూహిక కుంకుమార్చన కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. మంగళవారం తెల్లవారుజామున కార్పొరేటర్ ను హౌస్ అరెస్ట్ చేశారు కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావును ఉప్పల్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ చర్యపై మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల కాలంగా జూబ్లీహిల్స్ లో ఉన్న పెద్దమ్మ గుడిని ప్రభుత్వం కూల్చివేయడం హిందువుల మనోభావాల్ని దెబ్బతీయడమేనన్నారు.



## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**- దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్.**
**- ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్ కుమార్**






డిండి ఆగస్టు 12 నిజంచెపుతాంఅఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను డిండి లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత–అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని,స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదాని,కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆల్ఇండియా యూత్ ఫెడరేషన్ జిల్లా ఉపధ్యక్షులు ఏనమల్ల నవీన్ ఆల్ఇండియా యూత్ ఫెడరేషన్ నాయకులు భాను, సిద్ధూ, చరణ్,బన్నీ,పూజ, నిరోజ, స్ఫూర్తి,ప్రణవి, నిహారిక,శిరీష, శ్రావణి, సందీప్, శివ, పండు, అఫ్రోజ్, సురేష్, జస్వంత్, అఖిల, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకములు

హుజూర్నగర్ మండలం ఆగస్టు 12 నిజం చెపుతాం న్యూస్ (రూరల్). హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామములో శ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో ఈరోజు క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము 108 తమలపాకులు చే ఆకు పూజ గంధం సింధూరము పానకం వడపప్పు పండ్లు నారికేళం పులిహోర వడమాల ప్రసాద నివేద నలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఉదయం 9 గంటలకు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమనికి సహకరించిన వారు యరమాది లక్ష్మీనరసయ్య నాగమణి దంపతులు ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య ధర్మకర్తలు గంధం అంజయ్య తెలిపిశెట్టి హరీష్ కుమార్ వేముల నరసింహారావు కోల కృష్ణ ప్రసాద్ పెను బెల్లి హనుమంతరావు మేరక కవిత మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమార్ ఆచార్యులు పి శ్రీనివాసచార్యులు మరియు కొత్త ప్రవీణ్



కుమార్ గుప్త సైదులు వెంకటేశ్వర్లు సత్యనారాయణ పుష్ప అరుణమ్మ నరసమ్మ భానుమతి కావ్య ఆలయ సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడం జరిగినదిూ

## మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు**
**- ప్రతీ గడపగడపకు సంక్షేమ ఫలాలు**
**- ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చుతున్నాం**
**- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



డిండి ఆగస్టు 12 నిజంచెపుతాం:చందంపేట మండలంలోని రేకులగడ్డ రోడ్డు నుండి నల్లచెలముల గ్రామం వరకు 1.60 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా రేషన్ కార్డులు,రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ,రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10 లక్షల పెంపు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తీసుకు వచ్చినట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. మరోవైపు గ్రామ గ్రామాన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చందంపేట మండలంలోని పెద్దముల గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూఐ నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

**- పుట్టపాక ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మాజీ ఎంపిటిసి శివరాత్రి కవితా విద్యాసాగర్**
**- విద్యా వాలంటరీ నియమించి ఏడాది పాటు వేతనం అందజేస్తానని హామీ**

సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు12,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధ్యాయులను కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ కోరారు.పుట్టపాక ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 210 మంది విద్యార్థులకు కేవలం ఐదుగురు ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పాఠశాలకు ఒక విద్యా వాలంటరీను నియమించి ఏడాది పాటు వేతనం అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించే క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేస్తానన్నారు.భవిష్యత్తులో కూడా పుట్టపాక ప్రాథమిక పాఠశాలకు ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని విద్యార్థుల కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీరయ్య,గ్రామ పెద్దలు దొంతగాని పెద్దలు,దొంతగాని అమరేందర్,పిట్ట రాములు,రాచకొండ





గిరిబాబు,గాజుల మహేష్,జోకు మహేష్,బోయిని మల్లేష్,ఈదుల విక్రమ్ ,పంకేర్ల వికాస్ ముంత సాయి ముంత శ్రీశైలం,గాజుల సిద్దు,ఉపాధ్యాయులు,అంతటి శ్రీను, విమల,తదితరులు,పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే మన విజయానికి మూలం






**- స్వామి బోధమయానంద**

ఆలేరు ఆగస్టు 12 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో జరిగిన స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానందజీ మహరాజ్ మాట్లాడుతూ మన ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం అని అన్నారు.వివేకానంద కష్టాలను అధిగమించి అమెరికాలో విశ్వమత మహాసమ్మేళనంలో ప్రపంచాన్ని మంత్ర ముగ్ధుల్ని చేసిన ఘనతను ఆయన గుర్తుచేశారు.విద్యార్థులు వివేకానంద స్ఫూర్తితో విద్యలో,జీవనంలో ముందుకు సాగి ఉత్తమ పౌరులుగా మారాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు కూడా పిల్లలను ఆయన చూపిన మార్గంలో నడిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత స్వావలంబి భారత్ అభియాన్ కన్వీనర్ జి.రమేశ్ గౌడ్,పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్,వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్,ఆచార్యులు,పూర్వ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల జీవోలను విడుదల చేయాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్ ఆగస్టు, 12 (నిజం న్యూస్ )కనీస వేతనాలను సవరిస్తూ గతంలో విడుదల చేసిన ఐదు జీవోలకు యధాతథంగా గెజిట్ విడుదల చేయాలని, మిగిలిన 68 షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లేబర్ ఆఫీసులో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలల్లో నాలుగు సార్లు కనీస వేతన సలహా మండలి చేసిన సూచనలను బిఆర్ఎస్ ప్రభుత్వం బుట్ట దాఖలు చేసి కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడిన విధంగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కార్మిక వర్గ ఉద్యమాల ఫలితంగా 2021లో ఐదు షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ లకు జీవోలు విడుదల చేసి యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి గెజిట్ విడుదల చేయక పోవడం వలన కార్మికులు వేల కోట్ల రూపాయలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమ దోపిడిని ప్రోత్సహించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పారిశ్రామికవేత్తలకు వత్తాసు పలకడం అన్యాయమని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం




క్యాబినెట్ సబ్ కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా కనీస వేతనాల సలహా మండలి సిఫార్సులను అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను విడనాడి మిల్లులు, క్వారీలు, పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, ప్రయివేటు హాస్పిటల్స్, విద్యా సంస్థలు, ట్రాన్స్ పోర్ట్ తదితర 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు జిల్లా నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, వాసం దుర్గారావు, గుండా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న స్వంత నిధులతో విద్యార్థులకు నూతన షూలు పంపిణీ





ఆలేరు, ఆగస్టు 12 (నిజం చెపుతాం) ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తీన్మార్ మల్లన్న స్వంత నిధులతో వారికి షూల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఆలేరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు షూలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ,తెలంగాణ బీసీ పొలిటికల్ జె.ఏ.సి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్,ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు షూలు అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి లక్ష్మీ,బీసీ పొలిటికల్ జె.ఏ.సి సమన్వయకర్త బందారపు నర్సయ్య గౌడ్,ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల,సత్యవతి,వెంకటయ్యతో పాటు మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం వార్త కథనానికి స్పందించిన చైర్మన్

జడ్చర్ల ఆగస్టు 12, (నిజం చెపుతాం)సోమవారం ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన మున్సిపల్ చైర్మన్ పోస్ట్ ఆఫీస్ ముందర అండర్ బ్రిడ్జి నుండి వెళ్లే రోడ్డును పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలతనర్సింలు . వాహనదారులకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే అక్కడ సిసి రోడ్ వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ రాజు, రామ్మోహన్ పాల్గొన్నారు



# పెండింగ్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం ఆగస్టు 12, (నిజం న్యూస్ )పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. సిసి రోడ్లు,ఆసుపత్రి మరమ్మత్తులు,సబ్ సెంటర్ల నిర్మాణం పనులు పురోగతి వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు,సబ్ సెంటర్ భవనాలు,పాఠశాలల మరమ్మత్తు,కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ.. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారుపంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ



తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు.పంచాయతీరాజ్ శాఖ ద్వారా పూర్తిచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో ..ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,సిపిఓ రవీందర్,కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**- ఎమ్మెల్యే అన్న దుష్యంత్ రెడ్డి**



జడ్చర్ల ఆగస్టు 12, (నిజం చెపుతాం)కొత్తపల్లి ఇసుకతో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి ఎలాంటి సంబంధం లేదు నల్లకుంటను భూకబ్జా నుంచి కాపాడింది అనిరుద్ రెడ్డేచౌదూరులో నేను కొన్న భూమిపై బిఆర్ఎస్ నేతలు తప్పుడు ఫిర్యాదులు చేశారురాజకీయాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తే కోర్టుకు ఈడ్చి పరువు నష్టం వేస్తా జిల్లా కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే సోదరుడు దుశ్యంత్ రెడ్డి స్పష్టీకరణజడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఈరోజు వరకు ఇసుక రవాణాలో ఎక్కడా జోక్యం చేసుకోలేదని,, నల్లకుంట చెరువును కబ్జాల నుండి కాపాడిందే అనిరుధ్ రెడ్డి అని, నవాబుపేట మండలం చౌదూరు లో కొనుగోలు చేసిన 4.18 గుంటల భూమిలో ఎలాంటి వివాదాలు లేకపోయినా తనపై తప్పుడు ఫిర్యాదులు చేసారని ఎమ్మెల్యే సోదరుడు మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలో 30 ఏళ్లు వెనక్కి పోయిన జడ్చర్ల అభివృద్ధిని అనిరుధ్ రెడ్డి 30 ఏళ్లు ముందుకు తీసుకుపోయారని కితాబిచ్చారు. మరో ముప్పై ఏళ్ల పాటు అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే కొనసాగాలని జడ్చర్ల ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు.జడ్చర్ల కేంద్రంలో జనంపల్లి దుష్యంత్ రెడ్డి ఈరోజు మీడియా సమావేశం నిర్వహించి, ఇటీవలి కాలంలో తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగానే దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో తాను ఎప్పుడూ అవినీతికి పాల్పడలేదని, ఏ విషయంలోనూ తప్పు చేయలేదని స్పష్టంగా చెప్పగలనని అన్నారు. కొందరు టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీకి చెందిన వ్యక్తులు స్వలాభం కోసం నాపై ఆధారంలేని ఆరోపణలు చేసి, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తప్పుడు ప్రచారాలు మూడు అంశాల ను గురించి తనపై తన సోదరుడు అనిరుధ్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. దీనిలో మొదటి అంశం కొత్తపల్లి వాగు ఇసుక తరలింపు విషయం గూర్చి కొందరు, ఎమ్మెల్యే ప్రమేయంతో కొత్తపల్లి వాగు నుంచి ఇసుక తరలింపు జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి కొత్తపల్లిలో ప్రైవేట్ పట్టా భూమిలో సంబంధిత యజమానులు మైనింగ్ డిపార్ట్మెంట్ నుండి అనుమతి పొంది, జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్ ఓ సి తీసుకొని పూర్తిగా లీగల్‌గా ఇసుక తరలింపు చేయడం జరిగిందని చెప్పారు.దీనిపై ఏ అధికారి విచారణకు పిలిచినా తాను హాజరుకాగలనని,ఈ 4.18 గుంటల భూమి విషయంలో తాను ఏదైనా తప్పు చేసినట్లు తేలితే, దానిని ప్రభుత్వానికి ఉచితంగా రాసి ఇచ్చేస్తాను" అని సవాల్ చేసారు.. ఇది ముమ్మాటికి రాజకీయ కుట్ర ప్రయత్నం, ఈ తప్పుడు ప్రచారాల వెనుక ఉన్నది బిఆర్ఎస్ నేతల కుట్రే, ఎమ్మెల్యే గారిని, నన్ను రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఈ అపప్రథలు పుట్టిస్తున్నారన్నారు. ప్రజలు నిజానిజాలు అర్థం చేసుకుంటారని ఆశాభావంవ్యక్తం చేశారు.

# అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం..

రామగుండం ఆగస్టు 12,(నిజం న్యూస్) గోదావరిఖని 6,వార్డు సప్తగిరి కలని లో సీసీ రోడ్ మరియు యూజీడీ అభివృద్ధి కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ స్థానిక కౌన్సిలర్లు మరియు నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన,రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్. రామగుండం పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 6వ వార్డులో మంగళవారం రోజున,(టి యు ఎఫ్ ఐ యూ డి సి) నుండి 50 లక్షల రూ.నిధులతో సి.సి రోడ్ మరియు యూజీడీ నీ ర్మాణం కోసం పలు అభివృద్ధి కార్యక్రమలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన,ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటరు,వివిధ విభాగల అధ్యక్షులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సంగ్రామం లో విప్లవాగ్నిని రగిలించిన నిప్పుకణం ఏఐఎస్ఎఫ్

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాగం లోకేష్ వెలుగు శ్రావణ్**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్ ఆగస్టు, 12( నిజాం న్యూస్) స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవ వాగ్ని రగిలించిన నిప్పుకణం ప్రత్యేక తెలంగాణ సాధనకు తొలి దశ,మలి దశ ఉద్యమం లో వీరోచిత పోరాటం విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు నినాదంతో మహోద్యమందేశ చరిత్రలో ఎందరో త్యాగధనులను అందించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షుడు మాగం లోకేష్, జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ పేర్కొన్నారు స్థానిక మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 90 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలుపెరగని సమరశీల ఉద్యమాల వేదిక, దేశానికి ఎందరో త్యాగదనులను అందించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం .ఏఐఎస్ఎఫ్ స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమ వారసత్వంతో నిత్యా రంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం .ఏఐఎస్ఎఫ్ అని అన్నారు స్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామంలో ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్. 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ లక్నో నగరంలో ఏర్పాటు కాబడి నేటికీ 89సంవత్సరాలు పూర్తి చేసుకుని 90వ వసంతాలు అడిగిపెట్టి సుదీర్ఘ ఉద్యమ చరిత్ర ఏఐఎస్ఎఫ్ ఏకైక



విద్యార్థి సంఘం మెకాలే విద్యా విధానం మాకొద్దంటూ విద్యారంగంలో సంస్కరణల కోసం పోరాడి, కొఠారి కమిషన్ సిఫారసుల అమలు చేయాలని పోరాటం చేసిన ఘనమైన చరిత్ర ఏఐఎస్ఎఫ్ దే అన్నారు దేశ చరిత్రలో అటల్ బిహారీ వాజ్పేయి, జవహర్లాల్ నెహ్రూ, మహమ్మద్ అలీజిన్నా లాంటి మహా మహా మేధావులను దేశానికి అందించిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ కి ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్,పట్టన కార్యదర్శి చెలువురి వికాస్, ప్రకాష్,వంశి,ప్రతాప్,వీరు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండగ ఎఫెక్ట్.. రాష్ట్రంలోనే మొదటి స్థానం నిలిచిన గోదావరిఖని డిపో..

రామగుండం ఆగస్టు 12, (నిజం న్యూస్) డిపో మేనేజర్ నాగభూషణం63 లక్షల 25 వేల రూపాయలు ఆదాయం..గోదావరిఖని డిపో నందు డిపో మేనేజర్ నాగభూషణం,అసిస్టెంట్ మేనేజర్ డ్రైవర్,కండక్టర్, మెకానిక్స్, సూపర్వైజర్,సిబ్బందికి స్వీట్లు పంచడం జరిగినది.తేదీ:9.8.2025 రాఖీ పౌర్ణమి నాడు.. తెలంగాణ ఆర్టీసీ చరిత్రలోనే,63 లక్షల 25 వేల రూపాయలు ఆదాయం సంపాదించి, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన, గోదావరిఖని డిపో సిబ్బందిని, అభినందించి,వారి సేవలను గుర్తించి,స్వీట్లు పంచడం జరిగినది.ఈ కార్యక్రమంలో..ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ వలీ మహమ్మద్,కానిస్టేబుల్స్, సూపర్వైజర్స్,డ్రైవర్, కండక్టర్స్,మెకానికులు, ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**- బిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్**

గూడూరు ప్రతినిధి ఆగస్టు 12 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో సహకార సంఘం కార్యాలయం దగ్గర రైతులకు సరిపడా యూరియా అందించకపోవడంతో రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని నిరసనగా ఈరోజు భారత రాష్ట్ర సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ పట్టణ పార్టీ అధ్యక్షులు చీదురు వెంకన్న మండల సీనియర్ నాయకులు కటార్ సింగ్ గారు కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి రహీం సంపంగి రామన్న బొంత



రామన్న దామర స్టాలిన్ విజయ్ బానోత్ బెజ్జం రమేష్ దామరవంచ వెంకట్ రెడ్డి రవి మండల కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా ఉండాలి

తొర్రూరు ఆగస్టు 13(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా ఉండాలని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంయుక్త కలెక్టర్ కార్యాలయంలో గల జిల్లాపౌర సంబంధాల శాఖ కార్యాలయంలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారుల్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటు చేయడం శుభపరిణామణి, యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. మీరు సమాజంలో అనేక సమస్యలు జర్నలిస్టులు ఎదుర్కొంటున్నారని, వారికి చేదోడు వాదోడుగా ఉండడమే కాకుండా తమ వంతు సహకారాన్ని అందించి, మనోధైర్యనే నింపాలని తెలిపారు. వారిని కలిసిన వారిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్, ప్రధాన



కార్యదర్శి, వెల్తూరి పూర్ణ చందర్, గౌరవ సలహాదారుడు ధర్మారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య చింతకుంట్ల ఏకాంబరం, కోశాధికారి ఇరుకుల కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు సభ్యులు మిడతపల్లి సురేందర్ తదితరులు ఉన్నారు.

# లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు సీట్ల కేటాయింపు...

**.జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్**

రామగుండం ఆగస్టు 12, (నిజం న్యూస్)2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట,రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట)నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా..జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ,జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము(2) సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసక్తి,అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని,కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామని అన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కాదాసీ సిసిర, మేడిపల్లి గ్రామానికి చెందిన దొబ్బిలల అద్విత్ కుమార్ లను లక్కీ డ్రాప్ ద్వారా ఎంపిక చేశామని అన్నారు.,ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి మాధవి,ఈ డి ఎస్ సి కార్పొరేషన్ కే నరేందర్,విద్యార్థిని ఏ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

రామగుండం ఆగస్టు 12, (నిజం న్యూస్) జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో.. రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు,మత్తు వదులు, వ్యసనాలకు లోను కాకు..అనే నినాదంతో..సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా, రామగుండం ఎస్.ఐ ఎం శ్రీమతి జి.సంధ్య మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి.స్వర్ణలత మాట్లాడుతూ,నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజాన్ని కొరకు కృషి చేయాలని సూచించారు.అదే విధంగా..జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ, మహిళ ల హక్కులు, అంగన్వాడీ సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు,సఖి సేవలు,టోల్ ఫ్రీ నెంబర్స్,ఉన్నత విద్యా,లింగ వివక్షత,




%జూశీఎంశీ% చట్టం,బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ.జి. మోహన్,అధ్యాపక బృందం,పోలీసు సిబ్బంది,డిఅడిక్షన్ సిబ్బంది,ఐసిపిఎస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘన యాబై వేల రూపాయల జరిమానా విధింపు

గూడూరు ప్రతినిధి ఆగస్టు 12 నిజం చెబుతాం గూడూరు మండలం ఎక్సైస్ తెలిపిన వివరాలు ప్రకారం తేదీ 12-08-2025 న కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి శివారు మూడు చెక్కల తండాకు చెందిన బానోత్ సమ్మయ్య అనే వ్యక్తికి తహసిల్దార్ కె. రాజు గారు యాబై వేల రూపాయలు జరిమానా విధించడంతో, బానోత్ సమ్మయ్య యాబై వేల రూపాయలు చెల్లించడం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి శివారు మూడు చెక్కల తండాకు చెందిన బానోత్ సమ్మయ్య అనే వ్యక్తి గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండడంతో అతనిని కొత్తగూడ తహసిల్దార్ గారి ముందు తేదీ 21-06-2024 న బైండోవర్ చేయటం జరిగింది. అయితే సదరు బానోత్ సమ్మయ్య మళ్లీ నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడం జరిగింది. అయితే బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు బానోత్ సమ్మయ్య ను కొత్తగూడ తహసిల్దార్ కె.రాజు గారి ముందు ఈ ప్రవేశపెట్టగా వారు అతనికి యాబై వేల రూపాయల జరిమానా విధించడం తో బానోత్ సమ్మయ్య, యాబై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించటం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి తెలిపారు.ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు




రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము అలాగే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎక్సేంజ్ సీఐ ఎన్ బిక్షపతి ఎస్సై ఎస్ రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్- బుచ్చయ్య, కానిస్టేబుల్స్ సుధాకర్, బాలకృష్ణ, జాటోత్ కిషోర్, అభిలాష్, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ముట్టడించిన ఎస్ఎఫ్ నాయకత్వం

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్**

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(నిజం చెపుతాం)గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కళాశాల సమయంలో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వై జంక్షన్ నుంచి ర్యాలీతో ఐటీడీఏ ముట్టడించడం జరిగింది అనంతరం ఐటీడీఏ ఏపీఓ ఏపీఓ వసంతరావు, డిడి పోచం కు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుంచి పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ బిల్లులు విడుదల గాక వార్డెన్లు చైన్ల నిత్యం బ్యాంకులో పెట్టి ఆశ్రమ పాఠశాల హాస్టల్ లోనే వార్డెన్లకు రోజురోజుకు ఖర్చులు అధిక భారం అవుతున్నది తప్ప బిల్స్ అయితే విడుదల కావడం లేదు వార్డెన్లు రోడ్డున పడే పరిస్థితి కూడా కనపడుతుంది అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న మిస్ కాస్మోటిక్ బెల్స్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలో పూర్తిస్థాయిలో టీచర్లు, బాత్రూంలు మరుగుదొడ్లు , హాస్టల్లో ఫ్యాన్లు, పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలోనే పూర్తిస్థాయిలో బాత్రూంలో మరుగుదొడ్లు ఫ్యాన్లు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు గర్ల్స్ హాస్టల్ లోనే గర్ల్స్ వర్కర్లే ఉండాలి అదేవిధంగా రాయనగూడెం ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో లేవు అదేవిధంగా తుపాకులగూడెం కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మంగపేట ప్రాంతాల నుంచి డిగ్రీ ఐటిఐ జూనియర్ కళాశాలకు వందలాది మంది విద్యార్థులు వస్తుంటారు కళాశాల సమయంలో బస్సు సౌకర్యం లేక రోజు రోజుకు ప్రైవేటు వాహనాలకు రావాలంటే చదువులు




మార్గమధ్యలోనే ఆగిపోతున్నాయి సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ కేజీ రివర్స్మెంట్ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫ్లీజ్ రియంబర్స్మెంట్ విడుదలగాక దాంతోపాటు పెండింగ్లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాక పేద మధ్యతరగతి విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో దశల వారి పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ, టి, ఎల్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు కోకిల బాలు, జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు, మండల నాయకులు రాకేష్, సాంబశివరావు, హేమంత్ ,జస్వంత్ సంతోష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ






నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 12(నిజం న్యూస్ మండలం లోని కొమ్మాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 30,000/- రూపాయల విలువైన స్పోర్ట్స్ యూనిఫామ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు,వ్యవస్థాపకులు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తుకై సలహాలు సూచనలు అందించారు.పాఠశాల విద్యార్థులకు ఎల్లవేళలా ప్రజా గ్రంథాలయం అన్ని రకాల సహాయ సహకారాలు చేయడానికి ముందుంటుందని అన్నారు.2024-25 పదవ తరగతి ప్రథమ,ద్వితీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని ధరంసోత్ పందు,కాగిత మహేష్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజా గ్రంథాలయ వ్యవస్థాపకులు ఈర్ల అనిల్,సాయిలి రాజేంద్రప్రసాద్, అధ్యక్షులు మండల రాజు, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సతీష్, ముఖ్య సలహాదారులు బొజ్జు నరేష్, తంగళ్ళపల్లి యశ్వంత్,ఊరుకొండ రంజిత్,దొడ్డిపెళ్ళి మురళి,కాసు నవీన్,న్యాలా రాజు,పావని దేవులపల్లి,కక్కెర్ల నరేష్,కడారి మహేష్,గాదం చరణ్,బోళ్ల శివ కుమార్,ఈర్ల సురేష్,ప్రజా గ్రంథాలయ సభ్యులు, జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రజాపతి,ఉపాధ్యాయులు నటేషం మాలతి,ఉపాధ్యాయుల బృందం,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశాదీపం ఎర్ర సత్యం

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్**

జడ్చర్ల ఆగస్టు12, (నిజం చెపుతాం)బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల ఆరాధ్య దైవం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు.మాజీ ఎమ్మెల్యే , బీసీ బిడ్డ ఎర్ర సత్యం 30 వర్ధంతి సందర్భంగా వివిధ బిసి కుల సంఘ నాయకులు మరియు విద్యార్థి సంఘ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు..ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిరంతర పోరాడుతూ, అన్ని వర్గాలకు సమ






న్యాయం పాటిస్తూ ముందుకు పోయిన వ్యక్తి ఎర్ర సత్యమన్న అని కొనియాడారు.ప్రజల అభ్యున్నతి కొరకు తన చివరి శ్వాస వరకు పోరాడిన గొప్ప వ్యక్తి అని న్యాయం కోసం, ధర్మం కోసం చివరి వరకు నిలిచిన ఎర్ర సత్యం ను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు..ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా ఆధ్యక్షుడు బుగ్గన్న, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**- హాజరైన రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,ఆగస్టు,12( నిజాం న్యూస్)వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై దిశానిర్దేశం. చేస్తున్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు తొర్రూరు, మహబూబాబాద్ గణేష్, కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారినీ విజయ నిర్మల, డిపిఓ హరిప్రసాద్, ఈఈ పీఆర్ విద్యాసాగర్, ఈఈ ఆర్ అండ్ బి భీమ్లా నాయక్, ఈఈ ఐబీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని జిల్లా విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.





# తిరంగా పతాకాన్ని గర్వంగా ఎగురవేద్దాం, దేశభక్తిని చాటుదాం

**- రాష్ట్ర బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**



జడ్చర్ల ఆగస్టు 12, (నిజం చెపుతాం) స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి ఆధ్వర్యంలో హార్ గర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని నరేంద్ర మోడీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మ నిర్భర్ భారత్ కు ఇది నిదర్శనం అని వారు అన్నారు. ప్రతి పౌరుడికి గర్వకారణం ఆపరేషన్ సింధు అఖండ విజయం సాధించిన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు అని వారు అన్నారు. హార్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ పేద, ధనిక, చిన్న, పెద్ద, అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పథకాన్ని ఎగురవేయాలని వారు ఆకాంక్షించారు. హార్ ఘర్ తిరంగా అనేది మన త్రివర్ణ పతాకం వైభవాన్ని ఇనుమడింప చేసే ఒక ప్రత్యేక పండుగగా మార్చాలని వారు అన్నారు. ఈ ఆనందోత్సాహాల్లో త్రివర్ణ పతాకం మనల్ని ఐక్యంగా కలిపి ఉంచుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ , బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాబోతుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్, బీజేపీ టౌన్ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, బిజెపి మిడ్జిల్ మండల అధ్యక్షులు నరేష్ నాయక్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు లక్ష్మ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రేఖా, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు పిట్టల నరేష్,ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షులు జగదీష్ సింగ్, విశ్వనాథ్, మిడ్జిల్ బిజేపీ మాజీ అధ్యక్షులు నరేందర్,నరేష్ ,వెంకటయ్య, వట్టెం భీమయ్య,నవీన్,గణపతి,మోతిలాల్, శశాంక్, సూరజ్, దినేష్, మిరాజ్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ రచయితి అనిశెట్టి రజిత ఇకలేరు



తొర్రూరు ఆగస్టు 12(నిజం చెప్పుతాం) ప్రముఖ రచయిత్రి అనిశెట్టి రజిత మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం తెలియజేశారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేయడమే కాకుండా, స్త్రీ సామాజిక సమానత్వం కోసం తన రచనల ద్వారా చైతన్యం నింపారని గుర్తుచేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ముఖ్యమంత్రి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# యూరియా కొరత తీర్చటంలో విఫలమైన ప్రభుత్వం.



తొర్రూరు ఆగస్టు 12(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ తొర్రూరు మండలంలో రైతు సాగుకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కమిటీ,తొర్రూరు డివిజన్ కమిటీలు ఒక సంయుక్త ప్రకటనలో ఆరోపించాయి. వర్షాకాలం పంట సాగు వివరాలు వ్యవసాయ శాఖ వద్ద ఉన్న వారి నిర్లక్ష్యం మూలంగా రైతులు యూరియా కోసం నానా ఇక్కట్లు పడుతున్నారని ఆ ప్రకటనలో ఆరోపించారు ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో తొర్రూరు,పాకాల కొత్తగూడ,గంగారం, నరసింహుల పేట ఇతర మండలాలలో రైతులు పనులను మానుకొని రోజులకొద్దీ క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి దాపురించింది. తమ చెప్పులను క్యూ లైన్ లో ఉంచుతున్న రైతులు తమ పనులు మొత్తం వదిలేసుకొని రోజుల తరబడి పడిగాపులు పడుతున్న దుస్థితి సరికాదు. అవసరానికి సరిపడా యూరియా పంపించామని కేంద్ర ప్రభుత్వం, పంపించలేదని రాష్ట్ర ప్రభుత్వం పరస్పర ఆరోపణలతో కాలయాపన చేయటం తప్ప వాస్తవంగా రైతాంగానికి సరిపడా అందటం లేదని ఆరోపించారు. కొన్నిచోట్ల యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించి కృత్రిమ కొరత ద్వారా అధిక ధరలకు అమ్ముకోవటానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.రైతులు పనులు కోల్పోతూ రోజుల తరబడి క్యూ లైన్ లో నిలబడకుండా వ్యవసాయ శాఖ రెవిన్యూ శాఖ సహాయంతో ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీ ల వద్ద అవసరం ఉన్న రైతులకు సరిపడా అందించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ చేస్తుంది. రాజకీయ లబ్ధి కోసం పరస్పర ఆరోపణలు మాని రైతుకు ఏర్పడ్డ యూరియా కొరత సమస్యను తీర్చాలని కోరుతున్నాం. లేదంటే బాధిత రైతాంగంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.

# ఎగ్గిడి సంపత్ కుటుంబానికి అండగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం





**- లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

ఆలేరు,ఆగస్టు 12 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కురుమ వృత్తిదారుడు ఎగ్గిడి సంపత్ కుటుంబానికి చెందిన వంద గొర్రెలు అనూహ్యంగా కుక్కల దాడికి గురై మృతిచెందిన విషాద సంఘటన చోటు చేసుకుంది.ఈ బాధాకర ఘటనపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం,రాష్ట్ర కురుమ సంఘం నాయకులు క్యామ మల్లేశం మంగళవారం ఆదర్శ కురుమ సంఘం కార్యాలయంలో ఆ కుటుంబాన్ని సందర్శించి వారి పట్ల సానుభూతి తెలియజేశారు.వీరు ప్రమాదం ఎలా జరిగినదో వివరాలు తెలుసుకుని,కుటుంబాన్ని ఓదార్చి,వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేయాలని నిర్ణయించారు.అందుబాటులో ఉన్న అవకాశం మేరకు రాష్ట్ర కురుమ సంఘం ద్వారా లక్ష రూపాయల సహాయం కూడా అందజేశారు.అంతే కాకుండా,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా వివరాలు అందజేసి,ప్రభుత్వ పక్షాన మరింత సహాయం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రమాద బాధితుల కుటుంబం సత్వర సహాయం పొందేలా చర్యలు తీసుకోవడం రాష్ట్ర కురుమ సంఘం,ప్రభుత్వం యొక్క బాధ్యతగా భావించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం నాయకులు,స్థానిక సంఘాలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

**- తొర్రూరులో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు .**
**- విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా.**
**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్**




తొర్రూరు ఆగస్టు 12(నిజం చెప్పుతాం)అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత–అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని,స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదాని,కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల నాయకులు కిన్నెర సాయల్ , పస్తం సాయి కిరణ్ రాహుల్ ప్రణీత్, సాయి అనుప్, అభినయ్ , యకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా ఉండాలి.

**- దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటు చేయడం శుభపరిణామం.**
**- యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.**
**- మీకు చేదోడు, వాదోడుగా ఉండటమే కాకుండా నా వంతు సహకారాన్ని అందిస్తాను.**
**- జిల్లా పౌర సంబంధర శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్.**



మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 12, (నిజం చెబుతాం న్యూస్) జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా ఉండాలని జిల్లా పూర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంయుక్త కలెక్టర్ కార్యాలయంలో గల జిల్లాపౌర సంబంధాల శాఖ కార్యాలయంలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారుల్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటు చేయడం శుభపరిణామణి, యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. మీరు సమాజంలో అనేక సమస్యలు జర్నలిస్టులు ఎదుర్కొంటున్నారని, వారికి చేదోడు వాదోడుగా ఉండడమే కాకుండా తమ వంతు సహకారాన్ని అందించి, మనోధైర్యానే నింపాలని తెలిపారు. వారిని కలిసిన వారిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి, వెల్తూరి పూర్ణ చందర్, గౌరవ సలహాదారుడు ధర్మారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య చింతకుంట్ల ఏకాంబరం, కోశాధికారి ఇరుకుల కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు సభ్యులు మిడతపల్లి సురేందర్ తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న కేంద్ర ఎన్నికల కమిషన్

***- బిజెపికి అనుబంధ సంఘంగా వ్యవహరిస్తోంది***



ఆలేరు, ఆగస్టు 12 (నిజం చెపుతాం)బీహార్‌లో కేంద్ర ఎన్నికల కమిషన్ లక్షలాది ఓట్లను అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ,ఆలేరు మండల కేంద్రంలో సిపిఎం పట్టణ,మండల కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్,మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సంస్థగా ఉన్న భారత ఎన్నికల సంఘం,ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తోందని ఆరోపించారు.బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణలో 65.6 లక్షల ఓట్లను ఏకపక్షంగా తొలగించడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని విమర్శించారు.జూలై 27న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రిక ప్రకటన ప్రకారం 7.24 కోట్ల ఓటర్లు నమోదు కాగా,జూన్ 24న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభించిన రోజున 7.89 కోట్ల ఓటర్లు ఉన్నారని తెలిపారు.ఈ తేడా వెనుక కారణం ఏమిటో,ఇంతమంది ఎలా శాశ్వతంగా వలసపోయారని కమిషన్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీహార్ రాష్ట్రంలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇంటి నంబర్లు లేని 2.92 లక్షల ఓటర్లు ఉన్నారని,ఇది కూడా అనుమానాస్పదమని పేర్కొన్నారు.బిజెపి దేశవ్యాప్తంగా అధికారంలోకి రావడానికి ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకుంటోందని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్,జూకంటి పౌలు,సూదగాని సత్యరాజయ్య,వడ్డేమాను బాలరాజు,తాళ్లపల్లి గణేష్,పీక్క గణేష్,ఘనగాని మల్లేశం,కాసుల నరేష్,మద్దెల కుమార్,చౌడబోయిన యాదగిరి,గొడుగు దాసు,యాసారపు ప్రసాద్,ఎండి అఖిల్,గనగాని రాజు,బర్ల సిద్దులు,ఎర్ర రాజు,రాచర్ల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు ఆగష్టు 12 (నిజం న్యూస్): మునుగోడు మండలం ఎలగలగూడెం లో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తో కలిసి ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు.మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజ్ గోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టె నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా ఇప్పుడు కూడా చెప్తున్నా..మీరు మాటిచ్చారు ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దు ఇస్తామన్నమాట ఆలస్యమైంది సమీకరణాలు కుదరటం లేదు అంటున్నారు ఎందుకు కుదరటం లేదు సమీకరణలు ఎవరడ్డుకుంటున్నారు రాకుండా నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేము ఇద్దరం అన్నదమ్ములం ఉ న్నామనిపార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామనిఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంట ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్నఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి భువనగిరి పార్లమెంటు నుండి ఎంపీగా పని చేశాను నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది ప్రభుత్వ దవాఖానక పోతే పేదోడికి న్యాయం జరగాలి, ప్రైవేటు ఆసుపత్రులు ప్రైవేటు పాఠశాలలు పేదవాడి రక్తం తాగుతున్నాయి పేదవాళ్ల కండగా ఉండాలని నేను కష్టపడుతున్న ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదు అని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి- చెక్క వెంకటేష్



ఆలేరు, ఆగస్టు 12 (నిజం చెపుతాం)ఆగస్టు 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు హైదరాబాద్ మేడ్చల్‌లో జరగనున్న సిపిఐ పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు.మంగళవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను చెక్క వెంకటేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు.రాష్ట్ర మహాసభలకు వేలాదిగా తరలి వెళ్లి విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలు,ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,మహిళా సమాఖ్య జిల్లా కమిటీ సభ్యురాలు మాటూరు జనామ్మ,ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు పోటు ప్రవీణ్,సిపిఐ నాయకులు బొడ్డు ఆంజనేయులు,పిట్టల శ్రీదేవి,తుమ్మల నాగమణి,ఆలేటి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగురాలైన బాలికపై అత్యాచారం ఘటన కేసులో సంచలన తీర్పు

**- అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన వీరంశెట్టి సాంబశివ కు 20 ఏండ్ల శిక్షను విధించిన నల్గొండ ఫోక్సో న్యాయస్థానం**

**- అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్లో 15 ఏప్రిల్ 2017 న ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు**

అడవిదేవులపల్లి:ఆగస్టు 12(నిజం న్యూస్)అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన వికలాంగురాలు అయిన బాలికను అత్యాచారం చేసిన ఘటనలో అదే గ్రామానికి చెందిన వీరంశెట్టి సాంబశివ కు 20 ఏళ్ల శిక్షణ విధించిన నల్గొండ ఫోక్సో న్యాయస్థానం. 15 .4. 2017 రోజున రాత్రి 8 గంటల సమయంలో అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన వీరేశెట్టి సాంబశివరావు %ం/శీ% శ్రీనివాసరావు వయసు 31 సంవత్సరాలు ఆడదేలపల్లి గ్రామానికి చెందిన 17 సంవత్సరాల వయసు గల మైనర్ బాలికపై అత్యాచారం చేయగా అదే రోజున బాధితురాలి తల్లి ఇచ్చిన దరఖాస్తుపై అప్పటి ఎస్సై జె శివకుమార్ ఫోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయగా అప్పటి సీఐ జె. రవీందర్ ఫోక్సో కోర్టులో ఛార్జ్ సీటు దాఖలు చేయడమైనది. ఇట్టి కేసులో కోర్టు వారు 23 మంది సాక్షులను విచారించిన అనంతరం ఈరోజు అనగా 12.08.2025 రోజున నేరస్థుడు అయిన వీర%శీ%శెట్టి సాంబశివరావుకు 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు బాధితురాలికి నష్టపరిహారంగా 25 వేల రూపాయలను చెల్లించాలని తీర్పు ఇవ్వడమైనది. ఇట్టి కేసులో దర్యాప్తునకు సహకరించిన అప్పటి ఎస్సై శివకుమార్, సీఐ జె. రవీందర్ తో పాటు ప్రస్తుత ఎస్సై వి శేఖర్, పి ఎన్ డి ప్రసాద్, లైసెన్ ఆఫీసర్ మల్లికార్జున్, నరేందర్, కోర్టు కానిస్టేబుల్ బి.సత్యనారాయణ తో పాటు, పీపీ రంజిత్ కుమార్ లను డి.ఎస్.పి అభినందించారు.

# నిత్యశ్రీ పుట్టినరోజు సందర్బంగా విద్యార్థులకు అన్నం ఏర్పాటు



ఆత్మకూర్(ఎం) ఆగస్టు 12(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామానికి చెందిన గర్షకోట శ్రీనివాస్ కూతురు నిత్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా తను చదువుతున్న ప్రాథమిక పాఠశాలలో తోటి స్నేహితుల సమక్షంలో కేకు కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.అనంతరం విద్యార్థులకు అన్నం ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు.వారి స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోమయ్య,ఉపాధ్యాయులు మోహన్, వేణు, మరియు శ్రీనివాస్, ఎల్లయ్య మచ్చగిరి,సంతోష్, జంగులు,రాజు, అజీమ్, తదితరులు పాల్గొన్నారు

# హత్య కేసు నిందితుడు అరెస్ట్



ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (నిజం చెపుతాం) ములుగు జిల్లాకన్నాయిగూడెంలోని సర్వాయ్ గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి,.. న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. కేసు వివరాల ప్రకారం..మూడు రోజుల క్రితం కన్నాయిగూడెం మండలం సర్వాయ్ గ్రామంలో జరిగిన మడి రాజ బాబు (40 సంవత్సరాలు) హత్య కేసులోని నిందితుడైన కొరం రంజిత్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పూర్తి విచారణ జరిపిన పోలీసులు, సాక్ష్యాలను సేకరించి, నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. నిందితుడి బావ దగ్గర ఇంటి నిర్మాణ పనులు చేసి తనకు రావాల్సిన కూలీ పైసలు అడిగగా పని చేసిన మిగతా కూలీ వారికి డబ్బులు ఇచ్చి మృతుడు రాజ బాబుకి ఇవ్వడానికి నిరాకరించగా అట్టి కూలీ పని డబ్బుల గురించి నిందితుడి బావ ని నిలదీయగా అట్టి విషయాన్ని మనసులో పెట్టుకుని తన బావని డబ్బులు అడుగుతావా అని కోడిని కోసే కత్తి తో రాజ బాబు ప్రక్కటెముకల భాగంలో పొడవగా తీవ్ర రక్త స్రావమై మృతి చెందాడు. అనంతరం నిందితుడు పారిపోగా ఏటూరు నాగారం సి. ఐ. అనుముల శ్రీనివాస్ , కన్నాయిగూడెం ఎస్సై ఈనగాల వెంకటేశ్, మరియు సిబ్బంది నిన్న సాయంత్రం నిందితుడినీ పట్టుకుని పూర్తి విచారణ జరిపి అనంతరం నిందితుడు కొరం రంజిత్ ని రిమాండ్ తరలించారు.

# లీడర్ అంటే కేవలం రాజకీయమే కాదు అభివృద్ధి కూడా ముఖ్యమే





**- అభివృద్ధి జరుగుతుందనే ఆశతోనే మనల్ని ప్రజలు గెలిపిస్తున్నారు**

**- స్థానిక నాయకులందరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలంటూ పిలుపు**

**- అన్ని ప్రభుత్వమే చేయాలంటే అవ్వదు, సామాజిక స్పృహతో ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి**

**- వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు కడుపు తరుక్కుపోతుంది**

మునుగోడు ఆగస్టు 12 (నిజం న్యూస్): కింది స్థాయి నుండి పై స్థాయి వరకు రాజకీయాలలో ఉండే ప్రతి నాయకుడు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇటీవల ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ వసతిగృహాల సమస్యలపై పలుమార్లు ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఎన్నో సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు అధికారులు వెంటనే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ విభాగాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 17 రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గత వారం రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న సమస్యల నివేదికను ఎమ్మెల్యే కి సమర్పించారు వ్యక్తిగత ఇంజనీర్లనియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ఒకటే చేస్తే సరిపోదని నాయకులందరూ అభివృద్ధిలో భాగస్వామం కావాలని అభివృద్ధి కోసం ఎలా నిధులు సమీకరించాలనే దానిపై చర్చించారు.. నా మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో నిధులు కేటాయిస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నానని మర్రిగూడ లోని కస్తూరిబా బాలిక పాఠశాలలో మదనపు తరగతి గదులు కాంపౌండ్ వాల్, అదనపు బాత్రూంలు టాయిలెట్స్, నూతన డ్రైనేజీ సిస్టం లాంటి మౌలిక వసతులను కల్పిస్తున్నాన ని సంపాదన ఎక్కువగా ఉన్న నాయకులు కూడా తమ వంతుగా నిధులు ఇచ్చి అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు వివిధ దేశాలకు వెళ్లి అభివృద్ధి అయిన ఈ ప్రాంతానికి చెందిన ఎన్నారైల ద్వారా కూడా నిధులు సమీకరించాలని సూచించారు.నియోజకవర్గ అభివృద్ధిపై నాయకుల అభిప్రాయాలు ఆలోచనలు సూచనలు తీసుకున్నారు ఈ సమావేశంలో మన గ్రామం మన మండలం మన నియోజకవర్గం, మనమందరం అభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఆలోచనకు అంకురార్పణ జరిగింది సమావేశంలోని పలువురు ముఖ్య నాయకులు లక్షల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయిస్తానని హామీ ఇచ్చారు.పాత రోజులు వేరు నేటి సమాజం వేరని, మనం చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని అభివృద్ధి చేసిన వారికే రాజకీయాలలో కొనసాగే పరిస్థితి ఉందని అందుకే ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ తో నియోజకవర్గ అభివృద్ధిలో పాల్పంచుకోవాల్సిందిగా కోరారుఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రోడ్డుపై పగిలిన మిషన్ భగీరథ పైపు వృధాగా పోతున్న మంచి నీరు



జడ్చర్ల ఆగస్టు 12, (నిజం చెపుతాం)రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీనికోసం వేల కోట్లురూపాయలను వెచ్చించింది. ప్రజల కోసం ఇంత ఖర్చుచేసిన సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధా గామారుతుంది. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండాసర్కార్ పథకాలకు శ్రీకారం చుడుతుంటే క్షేత్ర స్థాయిలోమాత్రం వీటి ఫలితాలు ఆశాజనకంగా లేకుండాపోతున్నాయి. ఇలాంటి ఘటన తాజాగా మరోసారి జడ్చర్ల జాతీయ రహదారి వద్ద వెలుగు చూసింది. మిషన్ భగీరథపైపు పగిలి నీరు వృధాగా పోతున్న పట్టించుకునే వారుకరువయ్యారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 44వ జాతీయరహదారి ఫ్లైఓవర్ వద్ద సర్వీస్ రోడ్డు పక్క నుండి వెళ్తున్నమిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి ఉవ్వెత్తున మంచినీరుఎగసిపడుతున్నాయి.ఈ మంచినీరు సర్వీస్ తో పాటు ఫ్లైఓవర్ పై రోడ్డుపై కూడా పడుతుండడంతో 44 వ జాతీయ రహదారిపై హైదరాబాద్ బెంగళూరు వచ్చి పోయే వాహనదారులకు తీవ్ర ఆటంకంగా మారింది. మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ పగిలి నీరు వృధా పోతూ నదులను తలపించేలా ఉధృతంగా ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. రహదారిపై వాహనాలు అటు ఇటు నిలిచిపోయాయి. నీటిని చూస్తూ ఉన్నవారే తప్ప దాన్ని వృధా కాకుండా ఆపేవారు లేకుండా పోయారు. ఇంతగా నీరు వృధా పోతున్న ఏ అధికారి మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ పగిలిన విషయాన్ని కొందరు మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించడంతో వచ్చి చూస్తామని సమాధానం చెప్పినట్లు స్థానికులు తెలిపారు.

# కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం





కాటారం-మహాదేవపూర్ (భూపాలపల్లి) ఆగస్టు 12 (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం రాత్రి 8 గంటల కు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఏ.ఎం.సి. పాలకమండలి కమిటీ, మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని, రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, చైర్మన్ మరియు డైరెక్టర్ల కు సూచించారు.మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధుల సమక్షంలో, చైర్పర్సన్ గా పంతకాని తిరుమల - సమ్మయ్య, వైస్ చైర్మన్ గా చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లుగా రామగుండం శ్రీనివాస్, మహేష్ ,తిరుపతిరావు, పిల్లమారి రమేష్, ఎండి ఇర్షాద్, ముల్కల శ్రీనివాసరెడ్డి, గోమాస సడవలి, పోత రామకృష్ణ, దాసరి సంతోష్, జాటోత్ రాజారాం నాయక్, పాగే రాజయ్య ,మరియు ట్రేడర్స్ నుండి నడిపెల్లి భారతి, ముక్కు శ్రీనివాస్, తోట పెల్లి ప్రశాంత్, ఎడిఏ శ్రీపాల్ చే, డి ఎం ఓ కనక శేఖర్, ఏఎంసీ కార్యదర్శి లా షరీఫ్ ప్రమాణస్వీకారం చేయించారు.

# సమాజంలో జర్నలిస్టుల ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాచరచన పోటీలు




చందుర్తి ఆగస్టు 12(నిజం న్యూస్): స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా చందుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు గొట్టే మనోహర్, మొహమ్మద్ అజమ్ సలహా మేరకు సమాజంలో జర్నలిస్టుల ఆవశ్యకత అనే అంశంపై మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ, 9వ, పదవ తరగతులు చదివే విద్యార్థులకు మంగళవారం రోజున వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయా తరగతులు చదివే విద్యార్థులు అంశంపై చక్కటి వ్యాసాలను రాశారు. ప్రతి పాఠశాల నుండి ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులు నేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి లో జరిగే వ్యాసరచన పోటీలో పాల్గొంటారని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రెస్ క్లబ్ సభ్యులు రాజూరి విష్ణు, ఏనుగుల కృష్ణ, కొడగంటి గంగాధర్, రాజూరి సద్గుణ చారి, కార్తీక్, యాకూబ్, మేడిశెట్టి మధు, మేకల కొమరయ్య, రాజూరి రఘురాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, ఐడికార్డ్ ల పంపిని




చందుర్తి ఆగస్టు 12(నిజం న్యూస్):చందుర్తి మండలం మల్యాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా పాఠశాలలో చేరిన 45 మంది 6 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద సేవాసమితి మల్యాల వారి సహకారంతో ప్రధానోపాధ్యాయులు శ్రీ శరత్ చంద్ర ఆధ్వర్యంలో టై, బెల్ట్, ఐడికార్డ్స్ అందించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ చదువుల్లో, ఆటల్లో విద్యార్థులందరూ పోటీ తత్వంతో ముందుండాలని కోరారు. ప్రతి సంవత్సరం ఇలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో చేరిన ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా టై,బెల్ట్, ఐడికార్డ్ లను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ శరత్ చంద్ర గారు మరియు టీచర్స్ అమర్ నాథ్, రవీందర్, రాజ్ కుమార్, లావణ్య, స్వర్ణలత, రజిత, స్వప్న, మమత, లావణ్య స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు కొడకంటి గంగాధర్, పంచెరుపుల దివ్యసాగర్, మోత్కుపల్లి మధు,లోకోజు సతీష్, ఎన్నం శ్రీకాంత్, పొంచెట్టి నవీన్, బి సాన జలందర్, గొల్లపల్లి సాయి కృష్ణ, లక్క అనిల్, అనపర్తి వెంకటేష్ మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటిపై జాతీయ పతాకం

మచిలీపట్నం, ఆగస్టు 12,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఏర్పాటు చేసుకోవాలని కోరుతూ స్థానిక లేడీ యాంప్తుల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.జాతీయ పతాకం ను చేత పట్టుకొని దేశ భక్తి చాటి చెపుతూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సారి జాతీయ పతాకం ను ప్రతి గృహం పై ఎగురవేశేవిధంగా అవకాశం లభించిందని అన్నారు.దేశ భక్తిని చాటి చెప్పే విధంగా ప్రజలు,విద్యార్థులు ఆగస్టు15వ తేదీన తమ గృహాలపై జాతీయ పతాకం ను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఎన్.ఎస్.ఎస్.విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ




కార్యక్రమంలో అధ్యాపకులు లంకి శెట్టి హరినాథ్ బాబు, విజయశ్రీ,మనోహరం,మమత,మున్వర్ ,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారి డాక్టర్ ఎం దుర్గాదేవి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్ట్ 12 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం : జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం దుర్గాదేవి ఆధ్వర్యంలో బిక్కవోలు మండలంలోని 38 అంగనవాని కేంద్రాలు 37 పాఠశాలలు 2క్యాలజీలలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ 400ఏం జి మాత్రలు నమిలి మింగించుట జరిగింది, ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ మండలంలోగల అన్ని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ మరియుప్రైవేట్ పాఠశాలలు,కాలేజీల వారందరూ మా సిబ్బందికి సహకరించడం వలన మొత్తం5157 పిల్లలకు గాను 4972 మందికి ఆల్బెండజోల్ 400 ఏం జీ మాత్రలు మింగించుట ద్వారా 96.41 శాతం ఈరోజు సాధించడం జరిగిందని మిగతా వారికి ఆగస్టు 20వ తారీఖున మాస్ ఆఫ్ కార్యక్రమంద్వారా 100 శాతం సాధించడం జరుగుతుందని. ఈ మాత్రల వల్ల పిల్లల కడుపులో పెరిగే రింగ్ వార్మ్,ఎలిక పాములు నివారించబడి పిల్లలు రక్తహీనత నుండి రక్షించబడతారని,చదువులో జ్ఞాపకశక్తి, చలాకీ తనము విద్యలో ప్రావీణ్యత తెచ్చుకుందురని,అందుకు ప్రభుత్వం సంవత్సరానికి రెండు పర్యాయములు ఫిబ్రవరి మరియు జూలై, ఆగస్టు నెలలో ఈ




కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమం రాష్ట్రమంతా ఒకేరోజు జరగడం ద్వారా ఒకటి నుండి 19 సంవత్సరాల అంగనవాణి, స్కూల్, కాలేజీ పిల్లలందరికీ మేలు జరుగునని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన మండల అభివృద్ధి అధికారి వారికి మరియు మండల విద్యాశాఖ అధికారి వారికి, టీచర్లకు, వైద్యశాఖ, ప్రైమరీ హెల్త్ సెంటర్ల సిబ్బందికి, ఏఎన్ఎం, ఏం ఎల్ హెచ్ పీస్ కి, సూపర్వైజర్స్ %ఎఱ%, ఆశా కార్యకర్తలకు,ఐ సి డి ఎస్- అంగన్వాడి సిబ్బందికి వైద్యాధికారి డాక్టర్ ఎం దుర్గాదేవి కృతజ్ఞతలు తెలిపారూ

# బలభద్రపురంలో తీరంగా ర్యాలీ

**- ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చిన సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి**

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్టు 12 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, అధికారులుకలిసి సొసైటీ ప్రెసిడెంట్ నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోసైటి నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు తీరంగా ర్యాలీ జరిపారు అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులుఅర్పించారు ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ జాతీయ సమైక్యతా కోసం తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని,భారతదేశము యొక్క ఔనత్యాన్ని చాటి చెప్పాలని,ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఆలోచనతో ప్రతి ఒక్కరు కూడా ఉండి ఈ కార్యక్రమం తమదిగా భావించి పాల్గొనడం జరిగిందని తెలిపారు .ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.అందరూ భారత మాతా కీ జై అంటూ నినదించారు కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి సుబ్బారెడ్డి(దత్తుడు సుబ్బారెడ్డి) ఎంపీటీసీ చిన్నం వీర్రాఘవ





రెడ్డి, గ్రామ సర్పంచ్ రామారావు,మల్లిడి కనకప్రసాద్ రెడ్డి (దొరబాబు)తేతలి సుబ్బారెడ్డి, రాజేష్, సొసైటీ కమిటీ సభ్యులు మండ సూర్యనారాయణ రెడ్డి, సింగంపల్లి దేవుడు,గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి మండల స్థాయి అవగాహన సదస్సు





**- అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు**
**- దివ్యాంగులు, కిశోర బాలికలను స్వయం సహాయ సంఘాలలో చేర్పించడం**

ఇచ్చోడ ఆగస్టు 12,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని మహిళ స్వయ సహాయక సంఘాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్ర శక్తి కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం జగదీశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ సామాజిక చేకూర్పు నూతన సహాయక సంఘాలు ఏర్పాటు, విభిన్న ప్రభావంతుల సంఘాలు మరియు వమో వృద్ధుల సంఘాలు, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటుపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అరుణోదయ మండల సమైక్య ఇచ్చోడ ఇందిరా మహిళ శక్తి శిక్షణలో భాగంగా కోటి మంది మహిళా సభ్యులను సంఘాలలో చేర్పించి ఆ మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం గా గ్రామంలో ఎన్ని కుటుంబలు ఉన్నాయో, ఆ కుటుంబాలన్నిటిని మహిళా సంఘాల లో చేర్పించాలని ఉన్నారు. 60 సంవత్సరలు ఉన్న మహిళా యాక్టివ్గా ఉండి ఉన్నట్లయితే ఆ మహిళా సంఘం లో చేర్పించాలని అన్నారు. వికలాంగులను కూడా మహిళా సంఘాలలో చేర్పించి ప్రభుత్వం ఇచ్చినటువంటి లోన్స్ ను ఇప్పించే బాధ్యత మనదేనా అని అన్నారు. అలాగే కిషోర్ బాలికలు 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు కలిగి ఉన్న మహిళలను కూడా మహిళా సంఘాలలో చేర్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా బ్యాంకు లింకేజీ టార్గెట్ చేయాలని, మరి శ్రీనిధి శ్రీనిధి ఓడి రికవరీ ,రెగ్యులర్గా వస్తున్న రికవరీల వివరించి సీసీలతో పాటు వివో వి లకు వివరించి క్లుప్తంగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లయ్య భాస్కర్ సునీత వెంకమ్మ శకుంతల సుజాత శైలజ జ్ఞానేశ్వర్ మాధవ్ అలాగే ఐకెపి వివో ఏలు లక్ష్మణ చారి, బర్కుంట సుభాష్ గజ్జు శైలేందర్ రెడ్డి సునీత, స్వప్న అనిత ,శ్రీనివాస్ రెడ్డి, నికిత మాధవ్, రమేష్, శ్రీకాంత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి కళ్యాణ మండపం మేనేజర్ వేధింపులు తాళలేక వాచ్మెన్ భార్య ఆత్మహత్య ప్రయత్నం

కాకినాడ, ఆగస్టు 12 (నిజం ప్రతినిధి): కాకినాడ బాలా చెరువు కూడలి వద్ద గల తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపానికి చెందిన వాచ్మెన్ భార్య మేనేజర్ గా పనిచేస్తున్న ఎన్ఎస్ఎన్ రాజు వేధింపులు తాళలేక మంగళవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది వెంటనే మండపంలో వాచ్మెన్ గా చేస్తున్న కుశ్వంత్ తన భార్య అరుణను హుటాహుటిన సామాన్య ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి 100 కి ఫిర్యాదు చేశారు . ఆసుపత్రి సిబ్బంది స్పందించి ఆమెకు మెరుగైన వైద్యం అందించడంతో ప్రమాదం నుండి కొంత ఉపశమనం పొందింది ఈ విషయంపై భర్త కుష్వంత్ ను వివరం అడగక తాను తాను భార్య టిటిడి కళ్యాణ మండపంలో ఒకరు వాచ్మెన్ గాను తను భార్య స్లీపర్గాను విధులు నిర్వహిస్తున్నామని ఈ మధ్యకాలంలో వచ్చిన మేనేజర్ రాజు చిటికిమాటికి



దుర్భాషలాడుతూ తమను వేధించడమే కాకుండా తాను లేనప్పుడు తన భార్యను దూషించడంతో ఆమె మనస్థాపానికి గురై ఈ ఆత్మహత్య ప్రయత్నం చేసిందని దీనిపై అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు

# పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచకాలు,అధికార దుర్వినియోగం

**- ఎన్నికలను తక్షణమే రద్దు చేయాలి**
**- అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి..**

నిజం చెపుతాం న్యూస్:- అనపర్తి ఆగస్ట్:13తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణరెడ్డి పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల గురించి మాట్లాడుతూ పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను తక్షణమే రద్దు చేయాలి అని పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ప్రజాస్వామ్యాన్ని ముంచేసిందన్నారు . నియంతృత్వ పాలన కంటే ఘోరమైన అరాచకం అనిటీడీపీగుంపులు రిగ్గింగ్ చేశారని.గెలవలేమని తెలిసి తప్పుడు పద్ధతులకు పాల్పడిందని,కనీసంవైసీపీ ఏజెంట్లను కూడా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేదని,అంతేకాకుండా వైసీపీ కిచెందిన నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేశారని,రెడ్బుక్ రాజ్యాంగం అమలుతో ప్రజలు ఓటు వేయడానికి కూడా పోలీసులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని,పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టిడిపి నాయకులుప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ప్రవర్తించారని,పులివెందులలో గెలవలేమని ముందుగానే గ్రహించిన టీడీపీ, తప్పుడు విధానాల విత్తనం వేసి రిగ్గింగ్ యంత్రాన్ని నడిపారని,మేము ఓటు వేయాలి అని ప్రజలు



పోలీసుల ముందు మానవత్వం కోసం వేడుకునే పరిస్థితి ఏర్పడిందని.,ఈ దుస్థితి ప్రభుత్వ 'రెడ్ బుక్ రాజ్యం'ను బహిర్గతం చేసిందని,వైసీపీ నాయకులను ఇళ్లకే పరిమితం చేసి హౌస్ అరెస్ట్ చేయగా, ఇతర ప్రాంతాల వ్యక్తులను అనుమతించబోమని చెప్పి, జమ్మలమడుగు మరియు ఇతర ప్రాంతాల నుంచి టీడీపీ గుంపులను రప్పించి రిగ్గింగ్కు పాల్పడ్డారని,అందువలన ఈ ఎన్నిక తక్షణమే రద్దు చేసి మళ్ళీ తిరిగి సామరస్య వాతావరణన్ని కలిగించి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక నిర్వహించాలి అని ఆయన డిమాండ్ చేశారు

# నగరంలో సినీ నటి నిధి అగర్వాల్ సందడి

**- ఇమ్మడి సిల్వర్ జ్యువెలరీ షోరూం ప్రారంభం**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్ట్ 12:- కాకినాడ నగరంలో సినీనటి నిధి అగర్వాల్ సందడి చేశారు. కాకినాడలో దేవాలయం వీధిలో నూతనంగా ఏర్పాటుచేసిన ఇమ్మడి సిల్వర్ జ్యువెలరీ 11వ షోరూంను మంగళవారం ఆమె ప్రారంభించారు. నటి నిధి రాక కోసం పలువురు అభిమానులు, ప్రేక్షకులు ఆమెను చూసేందుకు షోరూమ్ వద్దకు భారీగా హాజరయ్యారు. ముందుగా షోరూం బయట ఏర్పాటు చేసిన వేదికపై ప్రేక్షకులను ఆకర్షించే విధంగా ప్రసంగించారు. అనంతరం షోరూం రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. షోరూమ్లోని అభరణాలను పరిశీలించారు. అనంతరం ఆమె ఫోటోలకు ఫోజులు ఇచ్చి సెల్ఫీలు తీసుకుంటూ ప్రేక్షకులను నిధి అగర్వాల్ అలరించింది. ఇది భారతదేశంలోని అతిపెద్ద వెండి అభరణాల షోరూమని సిఈవో ఇమ్మడి సునీత చెప్పారు. త్వరలో భీమవరం, నెల్లూరు, విశాఖ, గుంటూరులతో పాటు బెంగళూరులో మూడో షోరూంలను ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ ఇమ్మడి రమేష్ తెలిపారు. కొనుగోలుదారులకు మంచి ఆఫర్లను అందిస్తున్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి జ్యువెలర్స్ భాగస్వాములు ఇమ్మడి రాకేష్, జాబిలి, ఇమ్మడి రాజేష్, మౌనిక, పైండా వెంకటనారాయణ, ఫైండా కృష్ణ ప్రసాద్, బాదం బాలకృష్ణ,



తొమ్మండ్రు రాజాలు పాల్గొనగా ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా స్వరూప వ్యవహరించారు.

# ఘనంగా తీజ్ పండగ సంబరాలు

నేరడిగొండ ఆగస్టు 12,(నిజం చె చెపుతాం) నేరడిగొండ మండల కేంద్రంలోని మధు నగర్ కాలనీలో కైతి లంబాడీలు తీజ్ పండుగను ఘనంగానిర్వహించారు.పండుగను భారతదేశంలోని తెలంగా ణ్ణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు బీహార్ వంటి అనేక రాష్ట్రాలలో మహిళలు ఎంతో భక్తితో మరియు ఉత్సాహంతో జరుపుకుంటారు. ఇది వర్షాకాలం నెలల్లో సావన్ లేదా భద్రపదలో వస్తుంది. సోదరీమణులు కుటుంబం యొక్క ఆనందం, శాంతి మరియు రక్షణ కోసం తీజ్ మాతను ఎంతో భక్తితో ప్రార్థిస్తారు.ఇది సాధారణంగా రక్షా బంధన్ తర్వాత మూడు రోజులు మరియు జన్మాష్టమికి ఐదు రోజుల ముందు వస్తుంది. వివిధ ప్రాంతాలలో పంచాంగంలో స్వల్ప తేడాలు ఉన్నప్పటికీ, దీనిని ఒకే చంద్ర తేదీ కృష్ణ ఇది ఋతువుల మార్పుతో లోతైన సంబంధాన్ని చూపిస్తుంది. ఈ సంవత్సరం తీజ్ మంగళవారం, ఆగస్టు 12న వస్తుంది.తీజ్



అనేది మతపరమైన ఉపవాసం మాత్రమే కాదు, మహిళలను ఒకచోట చేర్చి సాంప్రదాయ సంస్కృతిని సజీవంగా ఉంచే పండుగ కూడా. ఈ రోజున, దేవత విగ్రహాలను మట్టితో తయారు చేస్తారు మరియు తరతరాలుగా అనుసరిస్తున్న సంప్రదాయాలను అనుసరిస్తారు. జానపద పాటలు, ఊయలలు మరియు సాంప్రదాయ రుచికరమైన వంటకాలతో ఇళ్ళు మరియు వీధులు నిండిపోతాయి. ఈ పండుగ తరతరాలుగా కొనసాగుతున్న భక్తి, త్యాగం మరియు ప్రేమకు ఇది ఒక అద్వితీయ ఉదాహరణ.కార్యక్రమంలో మహిళలు బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వేధింపులకు వివాహిత బలి



తలమడుగు ఆగస్టు 12( నిజం చెపుతాం ప్రతినిధి ): అత్తింటి వేధింపులకు వివాహిత బలి అయ్యింది తలమడుగు మండల ఎస్సై రాధిక తెలిపిన వివరాల ప్రకారం కాజ్జర్ల గ్రామానికి చెందిన మెట్టె మానస కు గంపల ప్రశాంత్ తో వివాహం జరిగింది ప్రశాంత్ కు ఆర్మీ ఉద్యోగం రావడం తో భార్య మానస ను తనతో పాటే జమ్ము కాశ్మీర్ కు తీసుకెళ్లాడు అయితే అక్కడ మానస ఆరోగ్యం క్షీంచించడం తో తిరిగి తల్లితండ్రులు తమ గ్రామం అయినా కాజ్జర్లకు తిరిగి తీసుకొచ్చారు అప్పటి నుండి ఆమెకు చికిత్స చేయిస్తున్నారు ఈ క్రమం లోనే మంగళవారం చికిత్స తీసుకుంటూ మానస చనిపోయింది అయితే మానస ఆరోగ్యం క్షీంచడానికి తన అత్తమామలు మరియు భర్త ప్రశాంత్ మానసిక వేధింపులే కారణం అని ఆరోపించారు ఈ మేరకు మృతురాలి తండ్రి పూర్ణ చందర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చెయ్యడం జరుగుతుంది అని ఎస్సై రాధిక తెలిపారు

# భైరోజు చంద్ర శేఖర్ ను సన్మానించిన జిల్లా ఎస్పీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 12 (నిజం చెపుతాం) ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి శిల్పకళా రంగంలో ప్రతిభా పురస్కారం అందుకున్న వనపర్తికి చెందిన శిల్పి భైరోజు చంద్ర శేఖర్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ మంగళవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో విభిన్న రంగాలలో ప్రతిభను సాధించిన కళాకారులు ఎంతో మంది ఉన్నారని అలాంటి వారు వెలుగులోకి రావలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. వంశపారంపర్యంగా వస్తున్న శిల్పకళను చంద్ర శేఖర్ చిన్ననాటి నుండి నేర్చుకొని ఎన్నో దేవాలయాలకు వందలాది విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని అన్నారు. నలభై ఏళ్లకు పైగా సాగిన ఆయన శిల్పకళా జీవితంలో ఇలాంటి అవార్డులను అందుకోవడం కొత్త ఉత్సాహాన్నిస్తుందని ఎస్పీ కొనియాడారు. శిల్పిగా,సాహితీవేత్తగా,పరిశోధకుడిగా బహుముఖీయమైన ప్రతిభ కనపరిచిన భైరోజు చంద్ర శేఖర్ మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఎస్పీ తమ ఆకాంక్షను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ. కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి జిల్లా విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, మారోజు తిరుపతయ్య, బి.యాదగిరి, మాజీ కౌన్సిలర్, బ్రహ్మ చారి, సుగుణబ్రహ్మయ్య, సత్యం, ఈశ్వరాచారి, శ్రీనివాసులు, డా. శ్యాంసుందర్,రమేష్, రామ్మోహన్, యాదగిరిచారి, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 12 (నిజం చెపుతాం)మంగళవారం ఆత్మకూరు మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. తెలంగాణ కోడు మిత్ర పథకం కింద ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థులు కంప్యూటర్ ద్వారా విద్యను నేర్చుకునేందుకు ఉన్నత పాఠశాలకు 10 కంప్యూటర్లు మంజూరు చేశారు. కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేసిన కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్నెట్, హెడ్ సెట్ లు ఏర్పాటు చేసి విద్యా సామర్థ్యాలు తక్కువ ఉన్న విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా మంజూరు ఆయన కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు చిన్న సంకలనం లెక్క ఇచ్చి పరిష్కరించమని అడిగారు. దాదాపు 8 నిమిషాలు వ్యవధి ఇచ్చిన ఒక్కరు సమాధానం రాయలేకపోయారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్ నిర్ఘాంతపోయారు. 10వ తరగతి విద్యార్థులు 6వ తరగతిలో ఉన్న చిన్న లెక్కను పరిష్కరించకపోవడం ఏమిటని లెక్కల మాస్టారును ప్రశ్నించారు. పద్ధతులు మార్చుకోవాలని, విద్యార్థులకు అంకిత భావంతో పాఠాలు బోధించాలని చెప్పారు. మళ్ళీ నెల రోజులకు వస్తానని ఎప్పటిలోగా లెక్కలలో విద్యార్థులు అభ్యసన సామర్థ్యం పెంచాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆత్మకూరు తహసిల్దార్ చాంద్ పాషా, సి.యం. ఒ మహానంది, మండల విద్యా అధికారి, ప్రధానోపాధ్యాయుడు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఓట్ల చోరిపై నిరసన

**- నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు,డాక్టర్ మల్లు రవి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 12 (నిజం చెపుతాం)నేడు న్యూ ఢిల్లీలో పార్లమెంట్ హౌస్ ముందు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ తో కలిసి దొంగ ఓట్ల నమోదు కార్యక్రమానికి నిరసన గా ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ గారితో కలిసి ప్లాకార్డ్లు పట్టుకొని నిరసన తెలిపిన తెలంగాణ ఎంపీల పోరం అధ్యక్షులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని అరెస్టు చేయించిన మోడీ ప్రభుత్వం. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఈ మోడీ ప్రభుత్వం ఈసీ చేస్తున్న దొంగ ఓట్ల నమోదు కార్యక్రమం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థనీ కూని చేస్తుందని, ఈ చర్య గందరగోళంగా ఉందని,నేడు నాయకుడు ప్రతిపక్షంతో పార్లమెంటు నుండి ఎన్నికల సంఘానికి వెళ్లడం ద్వారా ఓటు దొంగతనానికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ సంకీర్ణ ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

## అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు నిలబెట్టాలనే లక్ష్యం నాది.

**- కొరవడిన వసతుల కల్పన కోసం ఆరోగ్యశాఖమంత్రికి లేఖ రాస్తా**
**- క్రిటికల్ కేర్ సెంటర్ ను పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి**
**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 12 (నిజం చెపుతాం)జల్లా కేంద్రములో క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం)నిర్మాణం,ఆధునిక పరికరాలను మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి పరిశీలించారుఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సామాన్య పేద ప్రజలకు వైద్యం అందాలన్న సదుద్దేశ్యంతో ఆనాడు కె.సి.ఆర్ మండల స్థాయి,జిల్లా స్థాయి ఆసుపత్రులు అధునాతనమైన పరికరాలతో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో నా హాయంలో 17కోట్లతో క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం)అధునాతన పరికరాలతో మంజూరు చేయించాము అని అన్నారు. ఇట్టి నిర్మాణం,ఎక్విప్మెంట్లు గూర్చి ఏ.ఈ సాదిక్,కాంట్రాక్టర్ చంద్రమోహన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు .దాదాపు సమకురీనాయని వారు తెలిపారు. ఈ క్రిటికల్ కేర్ సెంటర్ లో 50బెడ్సులో ఒకేసారి 50మందికి అత్యవసర వైద్య సేవలు అందుతాయి అని అదేవిధంగా 25 ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఐసీయూ) బెడ్స్ తో వైద్యం అందిస్తారని నిరంజన్ రెడ్డి తెలిపారు. టి దయాగ్నటిక్ హబ్ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాలని 2కోట్ల 40లక్షలతో సి.టి స్కాన్ ఏర్పాటు చేశామని ఇందులో 135 పరీక్షలు నిర్వహించడానికి టి దయాగ్నటిక్ హబ్ సెంటర్ మంజూరు చేసి సేవలు అందిస్తున్నామని అన్నారు. ఇందులో 30,40పరీక్షలు నిర్వహించడం లేదని తెలిసిందని ఇట్టి విషయములో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మెరుగైన పరీక్షలు నిర్వహించాలని సూచించడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొరవడిన వసతుల,సేవల గూర్చి వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి లేఖ వ్రాస్తానని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రినీ పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. జిల్లా కేంద్రములో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి(మాత శిశు సంరక్షణ కేంద్రం)ను వార్డుల వారిగా కలియ తిరుగుతూ రోగులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు సావధానంగా విని వైద్యులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది రోగులతో ఆప్యాయంగా,వినమరంగా మాట్లాడాలని పరుష పదజాలం వాడరాదని హెచ్చరించారు. గర్భిణులునవజాత శిశువులను ఆప్యాయంగా పలకరించి తల్లుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పి రమేష్ గడ్,నందిమల్ల. అశోక్,గంధం. పరంజ్యోతి,విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ్,చిట్యాల.రాము, పాల్గొన్నారు.



# సొమ్ము దాతలది ఫొటోలు రేవంత్ రెడ్డివి

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 12 (నిజం చెపుతాం) ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సందర్శనలో భాగంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వ విధానాలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రజల అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించడానికి అంబులెన్సులు అందుబాటులో ఉండేవి కావని అనాటి పరిస్థితులలో మాజీ ఎం.పి రావుల. చంద్రశేఖర్ రెడ్డి ఒక అంబులెన్స్ సమకూర్చినారని తర్వాత తాను మంత్రిగా నియోజకవర్గంలో అన్ని మండలాలకు కొల్లాపూర్,అలంపూర్ నియోజకవర్గలలో 9అంబులెన్సులు కొన్ని సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా వ్యక్తిగత సొమ్ముతో,శ్రేయోభిలాషులు,స్నేహితులు,దాతల సహకారంతో సమకూర్చడం జరిగిందని వివరించారు. తాను బాధ్యత వహించి జిల్లా ప్రజల సౌకర్యకోసం సొంతంగా,దాతల సహాయంతో ఏర్పాటు చేస్తే సర్కార్ ఏకానా(నయా పైసా)ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాళ్ల ఫోటోలు ముద్రించుకోవడం సిగ్గుచేటు అని ఘాటుగా విమర్శించారు. సర్కార్ నిధులు ఇచ్చి స్టీకర్లు అతికించుకుంటే తప్పులేదు కానీ,దాతలు,తాను,శ్రేయోభిలాషులు సమకూర్చిన అంబులెన్స్ లమీద రేవంత్ రెడ్డి ఫోటోలు ముద్రించుకోవడం నిజంగా సిగ్గుచేటైన విషయం అని అన్నారు.

# ఆదర్శంగా వినాయక చవితి ఉత్సవాలు

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్ట్ 12 (నిజం చెపుతాం)ఈ సంవత్సరం వినాయక చవితి పండుగ ఉత్సవాలను తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచే విధంగా ఘనంగా జరుపుకుందామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గణేష్ చతుర్థి పండుగను పురస్కరించుకుని నగరంలోని తెలంగాణ చౌరస్తా వద్ద గల గణేష్ మండపంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొటీన్ గా అందుకు భిన్నంగా ఉత్సవాలు జరుపుకుందామన్నారు. ఈసారి మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి, మన సాంస్కృతిక సంప్రదాయాలను ప్రోత్సహిద్దామని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను వీలైనంత వరకు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. వివిధ రంగుల విగ్రహాల వలన నీటి కాలుష్యము వాయు కాలుష్యము ఏర్పడే ప్రమాదం ఉంటుందని, దానివలన అందరికీ అనేక ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మిథున్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి బాలయ్య, కె లక్ష్మణ్, పాండురంగ రెడ్డి, సురేష్, రాములు, అచ్చుగట్ల అంజయ్య వివిధ గణేష్ మండపాలకు చెందిన అధ్యక్షులు మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.

# చదువుల భార్గవిని సన్మానించిన జిల్లా ఎస్పీ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 12 (నిజం చెపుతాం ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ ని పూర్తి చేసి అందులో ఆరు బంగారు పతకాలు సాధించిన వనపర్తికి చెందిన గుండోజు భార్గవిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ మంగళవారం రోజు ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఇటీవల జరిగిన ఆ యూనివర్సిటీ 55వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,డిల్లీ ఐ సి ఏ ఆర్ డైరెక్టర్ అఫ్ జనరల్ డా.మంగీలాల్ జాట్ ఆమెను ఓవర్ అల్ కేటగిరీలో 4, ఫామ్ మిషనరీ, ఫుడ్ ప్రాసెసింగ్ లో 2 బంగారు పతకాలను అందజేసి సన్మానించారు. చదువులో చక్కగా రాణించి పలువురికి స్ఫూర్తిగా నిలిచిన భార్గవిని ఎస్పీ పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమె తండ్రి యాదగిరి ఆచారి స్వర్ణకార వృత్తి చేస్తూ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడం చదువు పట్ల ఆయనకు గల నిబద్ధతకు నిదర్శనమని ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసి ఆర్బి డిఎస్పీ, మహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, యం. తిరుపతయ్య, బి. యాదగిరి, భైరోజు చంద్ర శేఖర్,మాజీ కౌన్సిలర్ బ్రహ్మ చారి, సుగుణ బ్రహ్మయ్య ,ఈశ్వరాచారి శ్రీనివాసులు డా. శ్యాం సుందర్,మాధవాచారి,రమేష్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షం యొక్క వరద తగ్గడానికి చెరువులను పునరుద్ధరిస్తాం.. వి.జగదీశ్వర్ గౌడ్..

శేరిలింగంపల్లి, ఆగస్టు 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ ప్రభుత్వం నగరంలోని అన్ని చెరువుల పునరుద్ధరణ కోసం కఠిన చర్యలు తీసుకుంటూ కృషి కొనసాగిస్తోందని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, మంగళ వారం రోజు ఈఈ ఇరిగేషన్ శ్రీ నారాయణ ,ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఈఈ ఇంద్ర బాయి ,డీఈ శ్రీదేవి ,ఏఈ శ్రీ ప్రశాంత్ ,మన్యం నాయక్ ,ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి ,నియోజకవర్గ నాయకులు, కాలనీ నివాసులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాధాపూర్ డివిజన్ కానమేట్‌లోని మొండి కుంట చెరువు వద్ద నాళాల పునరుద్ధరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వర్షాల సమయంలో నీరు నిల్వవడం వల్ల వరదల సమస్యలపై స్థానిక కాలనీ సభ్యులు తమ ఆందోళనలు వ్యక్తం చేశారు. అనంతరం,డీ సిల్టింగ్,బండ్ల మరమ్మతులు,పునరుద్ధరణ,కాల్వల



పునరుద్ధరణపై దృష్టి సాధించడం జరుగుతుందని కాలనీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,రాజేష్,ప్రశాంత్,రాము, చౌదరి,కిషోర్,రవి,వర్మ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో బొడ్డు శంకర్ జన్మదిన వేడుకలు

మాడ్గుల ఆగస్టు 12 (నిజం చెపుతాం):తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు,రంగారెడ్డి జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు బొడ్డు శంకర్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో ఆమనగల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా మాజి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్,మాడ్గుల మండల పలువురు కాంగ్రెస్ నాయకులు బొడ్డు శంకర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, బాలాజీ సింగ్,పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి,సూదిని శ్రీనివాస్ రెడ్డి,యాట నర్సింహా, యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, యూత్ కాంగ్రెస్ తాలుక అధ్యక్షులు గాదెమోని దళపతి గౌడ్,సూదిని కొండల్ రెడ్డి, ఎరుకలి శివ కుమార్, పెంటమల్ల శ్రీశైలం,జగదీష్ గౌడ్, ఆమనగల్, తలకొండపల్లి,కడ్తాల్, మాడ్గుల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# టీకాతో నివారించగల వ్యాధులతో పాఠశాల వయస్సులో అందించే బూస్టర్ డోస్ కీలకం.

### - డాక్టర్ పి మదన్ మోహన్, ఎం డి పీడియాట్రిక్స్, హెూప్ చిల్డ్రన్స్ హాస్పిటల్, హైదరాబాద్..

శేరిలింగంపల్లి, ఆగస్టు 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్‌ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది వేసినప్పటికీ, ఆ రోగనిరోధక శక్తి కాలక్రమేణా బలహీనపడుతుంది. అందుకే పిల్లలకు నాలుగు మరియు ఆరు సంవత్సరాల మధ్య ఆ రక్షణ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఎన్ ఐ పి) 6, 10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్‌తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా 6 మరియు 14 వారాలలో పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, నాలుగు సంవత్సరాల వయస్సులో యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలు పాఠశాల పరిసరాలలో ఎక్కువ మంది పిల్లలను కలవటం ప్రారంభించినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. హైదరాబాద్ లోని హెూప్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఎం డి పీడియాట్రిక్స్ డాక్టర్ పి మదన్ మోహన్ మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యాన్ని ప్రణాళిక చేయడం అనేది మొదటి కొన్ని సంవత్సరాలకు మించి ఉంటుంది. 4 నుండి 6 సంవత్సరాల వయసులో బూస్టర్ అనేది పాఠశాల విద్య ప్రారంభ దశలో చేయటం ద్వారా శాశ్వత రక్షణను అందించే ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. పోషకాహారం,



అభ్యాసం మరియు భావోద్వేగ సంసిద్ధతతో పాటు తమ చెక్‌లిస్ట్‌లో తల్లిదండ్రులు చేర్చవలసిన కీలక అంశం ఇది" అని అన్నారు. డాక్టర్ పి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ , "పాఠశాల ప్రవేశ వయస్సులో బూస్టర్ మోతాదులు అందించబడినప్పుడు, మనం మరింత బలమైన, మరింత స్థిరమైన ప్రజారోగ్య వ్యవస్థను సృష్టించగలం. ఇది వ్యాధుల వ్యాప్తిని , చికిత్స భారాన్ని తగ్గిస్తుంది. భారతదేశం చాలా కష్టపడి నిర్మించిన నివారణ సంస్కృతిని బలోపేతం చేస్తుంది అని అన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధునిక కాంబినేషన్ వ్యాక్సిన్ల వాడకాన్ని సిఫార్సు చేస్తుంది, ఇవి ఒకే మోతాదుతో బహుళ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణను అందిస్తాయి. ఇవి ముఖ్యంగా పాఠశాల సంవత్సరాల్లో ప్రయోజనకరంగా ఉంటాయి. ఎక్కువ మంది టీకాల ప్రాముఖ్యత గురించి తెలుసుకుంటున్నందున, అనేక పాఠశాలలు నవీకరించబడిన ఆరోగ్య, టీకా రికార్డులను అడగడం ద్వారా సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది ఒకసారి మాత్రమే జరిగే పని కాదు, ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరించాల్సిన అవసరం ఉంది. పాఠశాల ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి అని తెలిపారు.

# వికలాంగుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

సోమాజిగూడ, ఆగస్టు, 12(నిజం చెప్తాం): వికలాంగుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ,గత పదేళ్లలో బీజేపీ ,బి ఆర్ ఎస్ లు వికలాంగుల సంక్షేమం కోసం చేసింది ఏమీ లేదని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య తెలిపారు .సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన వికలాంగుల రాష్ట్ర సదస్సు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలను సైతం తట్టుకుని సమావేశానికి వచ్చిన వికలాంగ సోదరీ సోదరులకు ఆయన కృత్జ్ఞతలు తెలియజేశారు .బీజేపీ , బి ఆర్ ఎస్ నాయకులు గత పదేళ్లుగా వికలాంగులకు చేసింది ఏమిలేదన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మొదటగా వికలాంగ సోదరి రజనీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగాన్ని కల్పించారని అన్నారు . వికలాంగుల స్వయం సహాయక గ్రూప్ లను ఏర్పాటు చేయడానికి నిధులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దే అన్నారు .తాను కార్పొరేషన్ చైర్మన్ అయ్యాక వికలాంగులకు పిఆర్ సి ఇచ్చే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు .వికలాంగుల అర్హత కోసం కేంద్రం 80 శాతం పైబడి వైకల్యం ఉంటేనే వికలాంగులుగా అర్హులు అని చెపుతుందని ,రాష్ట్రం మాత్రం 40 శాతం ఉంటే వికలాంగులకు అంతులేే కార్డులు వంటి ఎన్నో ప్రయోజనాలను కల్పించిందన్నారు . కేంద్రం వికలాంగులకు 5 శాతం బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా ప్రతీ వికలాంగుడికి కేవలం మూడు వందల రూపాయలు మాత్రమే ఇస్తుందని ,రాష్ట్రం నాలుగు లక్షల మందికి ,రెండు వందల కోట్ల



వరకు పెన్షన్ ఇస్తుంటే కేంద్రం మాత్రం 20 వేల మందికి మాత్రమే అదీ కేవలం 60 లక్షల రూపాయలు ఇస్తున్నారని పేర్కొన్నారు .రాష్ట్రంలోని బీజేపీ నాయకులు వికలాగులకు కేంద్రం ఇచ్చే పెన్షన్ లను కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి పెంచే ప్రయత్నం చెయ్యాలని లేదంటే పదవులకు రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు .ఇకనైనా అబద్దాలు మాట్లాడటం మానుకోవాలని ఆ పార్టీ నాయకులకు హితవు పలికారు .ఎమ్మెల్యే ,ఎం పి సీట్లల్లో కూడా వికలాంగులకు రిజర్వేషన్లను కల్పించాలని లేదంటే డిసెంబర్ ఒకటి తేదీన ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వికలాంగులందరితో కలిసి దీక్ష చేయనున్నట్లు ఆయన తెలిపారు .

# ఈనెల 15న డయాలసిస్ ప్రీమియం లీగ్

సోమాజిగూడ, ఆగస్టు 12(నిజం చెప్తాం): ఈనెల 15న డయాలసిస్ ప్రీమియం లీగ్ పేరుతో వివిధ రకాల కారణాలతో కిడ్నీలను కోల్పోయి తీవ్ర నిరాశ నిస్పృహలతో జీవనం కొనసాగిస్తున్న రోగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు డయాలసిస్ ప్రీమియం లీగ్ (డీపీఎల్) ను నిర్వహిస్తున్నట్లు కిడ్నీ నిపుణులు డాక్టర్ షోయబ్ అహ్మద్ ఖాన్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమెద్ చారిటబుల్ ట్రస్ట్, ఎస్ ఏపీ కిడ్నీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల బ్రోచర్ వైద్యులు అమీద్ అహ్మద్ ఖాన్ మహమ్మద్ ఖాదర్ లతో కలిసి ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15న యూసఫ్ గూడా లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బ్యాట్మెంటన్, చెస్ క్యారం బోర్డ్ బాస్కెట్బాల్ తో పాటు క్విజ్ కాంపిటీషన్స్ వంటి పోటీలు ఉంటాయని అన్నారు.




గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఆసక్తిగల డయాలసిస్ రోగులు ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 9281443868 సంప్రదించాలని కోరారు.

# ఆగస్టు 17 న లింబ్ ఫిట్ మెంట్ క్యాంప్

సోమాజిగూడ, ఆగస్టు 12(నిజం చెప్తాం): గత 40 సంవత్సరాలనుండి దివ్యాంగులకు ఉదయ్ పూర్ కేంద్రంగా సేవలందిస్తున్న నారాయణ్ సేవా సంస్థాన్ ఆగస్టు 17 వ తేదీన చంపాపేట్ లోని మినర్వా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన నారాయణ లింబ్ ఫిట్ మెంట్ క్యాంపులో తెలంగాణ రాష్ట్రంలోని 780 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు, కాళ్ళు అందజేయనున్నట్లు సంస్థాన్ ప్రతినిధులు తెలియజేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థాన్ మీడియా, పి ఆర్ డైరెక్టర్ భగవాన్ ప్రసాద్ గౌర్, అల్కా చౌదరి, జస్మత్ భాయ్ పటేల్, మహేంద్ర సింగ్ రావత్ లతో కలిసి క్యాంపు బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌర్ మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఎంపిక చేసిన 780 దివ్యాంగులు ఈ క్యాంపు ద్వారా లబ్ది పొందనున్నట్లు తెలిపారు. వైకల్యంతో బాధ పడుతున్న దివ్యాంగులు ఇతరులపై



ఆధార పడకుండ స్వయం స్వావలంబన కోసం సంస్థాన్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్, ఎం పి వంశీ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

# శ్రావణ మాస బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, ఆగస్టు 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శ్రావణ మాస బోనాల సందర్భంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపీనగర్, బాపూనగర్లో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, అనంతరం నిర్వహించిన పలారం బండి కార్యక్రమంలో పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రావి యాదవ్. రవి యాదవ్ మాట్లాడుతూ,"పోచమ్మ తల్లి అనుగ్రహం మన ప్రాంత ప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం ప్రసాదించాలని అమ్మవారిని కోరుకుంటున్నాను. మన సంప్రదాయాలను కాపాడుకుంటూ సామాజిక ఐక్యతను బలపరచాలని ఆశిస్తున్నాను". ఈ కార్యక్రమంలో కే.ఎన్. రాములు,రవి కుమార్,పవన్, స్వామినాథ్, గడ్డం శ్రీనివాస్, శంకర్, శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్,రాజు గౌడ్, వడే శ్రీనివాస్,మల్లేష్ ముదిరాజ్,సుమన్,శ్రీకాంత్,గంగాధర్ గౌడ్,



కొండకల్ శ్రీనివాస్, నవీన్ గౌడ్, మున్నా,తదితరులు పాల్గొన్నారు. మీ,యం.రవి యాదవ్. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ శేర్లింగంపల్లి నియోజకవర్గం.

# పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

మాడ్గుల ఆగస్టు 12 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని దొడ్లపహాడ్ గ్రామానికి చెందిన పాలకూర్ల జంగయ్య గౌడ్ (40),వృత్తి ఆటో డ్రైవర్ సోమవారం రాత్రి 9 గంటల సమయంలో తమ వ్యవసాయ పొలంలో పురుగుల మందు సేవించి అతని తమ్ముడు వెంకటయ్యకు సమాచారం ఇవ్వగా అతను కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి చేరుకొని చూడగా అతని పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం ఆమనగల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి



డాక్టర్లు తాత్కాలిక చికిత్స అందించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించవలసిందిగా సూచించడంతో అక్కడి నుండి తరలించి కల్వకుర్తి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ అదే రాత్రి 10 గంటల 50 నిమిషాలకు మృతి చెందినట్లు కల్వకుర్తి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు కుటుంబ సభ్యులకు చెప్పినట్లు సిఐ వేణుగోపాలరావు తెలిపారు. మృతునికి భార్య,ఒక కుమారుడు,ఒక కూతురు ఉన్నారు. మృతుని తండ్రి కృష్ణయ్య గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వేణుగోపాల్ రావు వెల్లడించారు.

# ఫలహారం బండి ఊరేగింపులో హనుమాన్ యూత్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



శేరిలింగంపల్లి ఆగస్టు 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ శ్రీ పోచమ్మ తల్లి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఫలహారం బండి ఊరేగింపులో హనుమాన్ యూత్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ ని యూత్ సభ్యులు



శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అంగరంగా వైభవంగా జరిగిన అమ్మవారి ఊరేగింపు, పోతరాజుల నృత్యాలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, హనుమాన్ యూత్ మహేష్ చారీ, సుధాకర్, రవి, ప్రభాకర్, రాజు, కృష్ణ, బ్రమ్మ చారీ, రంగస్వామి, రమేష్, ప్రవీణ్, మరియు శ్రవణ్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘం లో సభ్యురాలు గా ఉండాలి






**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఆగస్టు 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళల ఆర్థిక, సామాజిక స్థిరత్వం సాధనలో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమం క్రింద అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, దివ్యాంగులు మరియు కిషోర బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాలలో లేని అర్హులైన గ్రామీణ మహిళలను గుర్తించి, వారిని ఎస్ ఈ ఆర్ పి ఆధ్వర్యంలో ఋణ సౌకర్యాలు, జీవనోపాధి అవకాశాలు, చిన్నతరహా వ్యాపారాల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా, గ్రామీణ సమాజంలో వారి స్థానాన్ని మరింత బలపరచాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. అందులో భాగంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధ మహిళలతో 10%-%15 మంది సభ్యుల వృద్ధ స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులతో 5%-%15 మంది సభ్యుల ప్రత్యేక సంఘాలు, అలాగే 15%-%18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలతో 10%-%15 మంది సభ్యుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సంఘాల ద్వారా వారికి ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సాయం, శిక్షణ వంటి సదుపాయాలను అందించి, వారిని సమాజంలో మరింత చురుకుగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ స్థాయి సహాయక సిబ్బంది, సి సి లు, ఏం ఎస్ ఓబీ లు చురుకుగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హురాలికి ఈ పథకం గురించి అవగాహన కల్పించడంతో పాటు, సంఘాలూలో చేరడానికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో డి ఆర్ డి ఓ విద్యా చందన గ, అధనపు డి ఆర్ డి ఓ నీలేష్ , మహిళా శిశు సంక్షేమ అధికారి శ్ స్వర్ణలత లెనినా , ఎల్ డి ఎం రామిరెడ్డి , అడల్ట్ ఎడ్యుకేషన్ డి డి అనిల్ , జిఎం (జి ఐ సి) , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత , డీపీఎం లు, ఏపీఎం లు, సీసీ లు, ఏం ఎస్ ఓబీ లు పాల్గొన్నారు.

# కురిసిన వర్షం.... రైతన్నలకు హర్షం

**-కరుణించిన... వరుణుడు**
**-ఎండిపోతున్న.. వరి పంటకు జీవం**
**-రైతుల కళ్ళ ల్లో.. ఆనందం...**

చర్ల ఆగస్ట్ 12 (నిజం చెపుతాం) వర్షాభావ పరిస్థితులలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్న తరుణంలో వరుణుడు కరుణించాడు మండలంలో వర్షాధారంగా రైతన్నలు సాగుచేసిన పంటలు నీరు లేక ఎండిపోతున్న సమయంలో వరుణుడు కరుణించి కురిపించిన వర్షం ఎండిపోతున్న వరి పంటకు జీవం పోసింది.. దీంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపించింది.. మండలంలో మిర్చికి గతంలో రేటు పలకడంతో రైతన్నలు దానిపై మొగ్గుచూపి వరి పొలాలను మెరక గా తయారు చేసి మిర్చి పంట వేశారు దీంతో వరి విస్తీర్ణం తగ్గింది.గత సంవత్సరం మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పులపాలయ్యారు. ఈ సంవత్సరం మిర్చి పంట వేసిన మెరక ఫలాలను సైతం మాగానిగా తయారుచేసి వరిసాగు చేశారు. వర్షాధారంపై ఆధారపడి ఉన్న వరి పంట పొలాలు మీరు లేక విలవిలలాడిపోతున్న తరుణంలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఎండిపోతున్న పంటలకు కొంత జీవం పోసింది. వర్షాధారం పై సుమారు 5000 ఎకరాలు రైతన్నలు వరిసాగు చేశారు. కొన్నిచోట్ల సరైన వర్షాధారం లేకపోవడంతో పంట పొలాలు బీడు భూములుగా మారాయి. మరి కొన్ని చోట్ల పంట పొలాలు బీటలు బాసాయి.ఇప్పటికే ఒక ఎకరానికి వరి పంటకు సుమారు 20 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. పైరు ఎదుగుదల తరుణంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా పొలాలు బీటలు భారీ పంట ఎండిపోతున్న తరుణంలో వరుడు కరుణించడంతో పొలాలకు జీవం పోసినట్లైంది. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు

# బోనకల్ మండలం ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నూతన కమిటీ ఎన్నిక

బోనకల్ ఆగష్టు 12,నిజం చెపుతాం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో గల తేజ ఫంక్షన్ హాల్ నందు మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నూతన కమిటీ ఏర్పాటు చేయడమైనది ఈ కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు అంజయ్య , ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలరాజు, కార్యదర్శి అజిద్ షరీఫ్, తల్లాడ మండలం అధ్యక్షులు వేంకటేశ్వరరావు, వైరా పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ గారపాటి అశోక్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీ ఏర్పాటు మండలంలో అన్ని గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లు పాల్గొని నూతనంగ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను,ప్రధాన కార్యదర్శులు,సహాయ కార్యదర్శి, కోశాధికారి ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా కరివేద కనకారావు, ఉపాధ్యక్షులుగా చింతలచెరువు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బండి ముఖేష్, సహాయ కార్యదర్శిగా తోటపల్లి శ్రీనివాసరావు, కోశాధికారిగా మేడిపల్లి వీర బ్రహ్మచారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం ఎన్నికైన వారు



మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ కి ఎటువంటి సమస్యలు వచ్చిన ముందుండి ఆ సమస్యను పరిష్కరిస్తామని ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా తమ పనులు చేసుకుంటామని ప్రతి ఒక్క సభ్యుడికి అండగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే ఉత్సవ కమిటీలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి.

**- ఆగస్టు 12 సూర్యాపేట నిజం చెపుతాం**
**- పర్యావరణ రక్షణకు పాటుపడాలి.**
**- %ణజీ% లు, బాణాసంచా పూర్తిగా నిషేదం.**
**- మండపాలు రోడ్లపై ఏర్పాటు చేయొద్దు.**
**- సంభందిత శాఖల ముందస్తు అనుమతులు తప్పనిసరి.**




నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకునే వారు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపినారు. త్వరలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీలు, యువత ముందస్తు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని భద్రత పరమైన చర్యల దృష్ట్యా పోలీసు శాఖ సూచించే నియమ నిభందనలు పాటించాలని ఎస్పి గారు కోరారు. మట్టి గణపతి ప్రతిమను ప్రతిష్టించి పర్యావరణ రక్షణకు బాధ్యతగా ఉండాలని అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా చేయవద్దు, %ణజీ% లు పెట్టవద్దు, బాణసంచా పెల్చవద్దు అన్నారు. మండపాల ఏర్పాటుకు ముందస్తుగా అన్ని అనుమతులు తీసుకోవాలని అన్నారు. ప్రయాణికులకు, సామాన్యులకు, ఇతర మత్తస్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా మండపాలు ఏర్పాటు చేయడం మంచిది అని తెలిపినారు. శాంతి సామరస్యాల ప్రతీకగా ఉత్సవాలు ఉండాలని అన్నారు, మండపాల వద్ద నిబంధనలు పాటించాలి, పోలీసు అనుమతులు తీసుకోవాలని కోరారు. శాంతి, సామరస్యానికి మనం పాటుపడాలి, సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలి, జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది, ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకూబ్ వలి**

నాగారం ఆగస్టు 12. నిజం చెపుతాంపర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు చెట్లను నాటండి అని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు షేక్ యాకూబ్ వలి. మంగళవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో మొక్కలను నాటి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనం లేనిదే మనం లేమని ప్రతి జీవికి ఆక్సిజన్ ను ఇచ్చి, ప్రాణాలు కాపాడేటువంటి చెట్లను ప్రతి ఇంటా కనీసం రెండు మొక్కలు అయినా నాటండని ప్రజలకు తెలియజేశారు.ఆకుపచ్చ తెలంగాణ సాధనలో భాగస్వాములు కండి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన వన మహొత్సవం కార్యక్రమంలో భాగస్వాములు కండి అని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ



నాయకులు సీనియర్ నాయకులు షేక్ జాన్, చిప్పలపల్లి శేఖర్, షేక్ బడేసాబ్, షేక్ అక్బర్ పాషా,షేక్ లాలు, షేక్ బడేసాబ్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో చట్టం చేసే వరకు పోరాటం



**- పల్లె వెంకటరెడ్డి పట్టణ కార్యదర్శి**

హుజూర్ నగర్ ఆగస్టు 12 నిజం చెపుతాం న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో చట్టం చేసే వరకు పోరాటాలు తప్పవని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు పార్లమెంటులో చట్టం చేయాలను కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన అనంతరం 56 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపితే,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టం చేయకుండా వక్ర భాష్యాలు చెబుతుందని,బిజెపి ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని,బీసీ బిల్లును అడ్డుకొని బీసీలకు తీవ్రద్రోహం చేస్తుందన్నారు.బీసీ రిజర్వేషన్లు దేశమంతా అమలు చేయాల్సింది పోయి,రిజర్వేషన్లు అమలుకు ముందుకు వచ్చిన తెలంగాణ ప్రభుత్వం బిల్లును అడ్డుకోవడం సరైన కాదన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఒంటరిగా పోరాటం కాకుండా అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకువెళ్లి ఐక్యంగా పోరాడాలని కోరారు.రాష్ట్రం నుండి ఎన్నికైన బీజేపీ ఎంపీలలో బీసీ ఎంపీ కేంద్ర మంత్రి గా ఉన్నారని ఆయన సైతం బీసీ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అనంతరం తహసిల్దార్ నాగార్జున రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వాసనబోయిన హుస్సేన్, పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు శీలం శ్రీను,తుమ్మకొమ్మయోన, చిన్నం వీరమల్లు,ఎలకా సోమయ్య గౌడ్,రేపాకుల మురళి,నర్సింగ్ లింగమ్మ,డివైఎఫ్ఐపట్టణ అధ్యక్ష కార్యదర్శులు మీసాల వీరబాబు, ఇందిరాల నరేష్,పార్టీ పట్టణ కమిటీ సభ్యులు శీలం వెంకన్న, పులిచింతల లక్ష్మమ్మ,పాశం వీరబాబు,పంగా వెంకటి, చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు,ఇంటి తిరపయ్య,దుగ్గి వేణు ముసిని శంబయ,శీలం సావిత్రి,కిషోర్,వెంకటేష్ నాయక్, షేక్ కాసిం,కొప్పుల నాగమ్మ,పిట్టల నాగేశ్వరరావు,వట్టికూటి శ్రీను,అత్తిని అక్కమ్మ,తురక తిరుపతమ్మ,దాసరి సుభద్ర, వెంకన్న,కృష్ణా సైదా,గెల్లి రోశయ్య భూపతి సైదులు నెల్లుట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న సంఘం అధ్యక్షుడిగా పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్

**- 23 సంవత్సరాలుగా సర్దార్ పాపన్న చరిత్ర వెలుగులోకి తేవడానికి కృషి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 13( నిజం చెపుతాం )పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న మహారాజు 365 సంవత్సరాల క్రితం మొగల్ చక్రవర్తిని గడగడ లాడించి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించారు. సర్దార్ పాపన్న ను ఆదర్శంగా తీసుకొని 23 సంవత్సరాలుగా నిరంతరం పాపన్న చరిత్రని ప్రచారం చేస్తూ సర్దార్ పాపన్న సినిమా, పాపన్న విగ్రహాలు ఏర్పాటు చేస్తూ సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ ద్వారా సేవలందించడం పాపన్న చరిత్రను ప్రచారం చేయడంలో పూర్తి సమయాన్ని అందించారు. విద్యార్థి దశలోనే పాపన్న చరిత్రని గ్రామ గ్రామాన తీసుకువెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. 23 సంవత్సరాలుగా నిరంతరం పాపన్న చరిత్రకే పోరాటం అందులో భాగంగా ప్రభుత్వాలను ఎన్నో సందర్భాల్లో కలవడం సర్దార్ పాపన్న జయంతి వర్ధంతి అధికారంగా నిర్వహించాలని విన్నవించడం అది ప్రభుత్వం అంగీకరించడం అభినందనీయం. ప్రస్తుతం ఉన్న ముఖ్యమైన డిమాండ్ జనగాం జిల్లాకు సర్దార్ పాపన్న గౌడ్ మహారాజ్ జిల్లాగా ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరిచింది అట్టి విషయాన్ని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాం. ట్యాంక్ బండ్ పై సర్దార్ పాపన్న మహారాజు గారి విగ్రహం ప్రతిష్టించాలి, సర్దార్ పాపన్న గారి స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేయాలి ఇది ముఖ్యమైన డిమాండ్. తెలంగాణ రాష్ట్రం లో 33 జిల్లాలో సర్దార్ సర్వాయి పాపన్న సంఘం కమిటీ ఏర్పాటు చేయబోతున్నాం. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం మా ముఖ్యమైన పోరాటం. ఏ పొలిటికల్ పార్టీకి సంబంధం లేకుండా కేవలం ప్రజల క్షేమం కోసమే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం ఈ సంఘం ఏర్పాటు చేయడం జరిగినది.

# పారిస్ లో కుక్కలను చంపారు... అప్పుడేం జరిగిందంటే...!: చరిత్ర గుర్తుచేసిన మేనకా గాంధీ

ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని బహిరంగ ప్రదేశాల్లో ఉన్న వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఈ తీర్పుపై బీజేపీ ఎంపీ, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ తీవ్రంగా స్పందించారు. ఈ నిర్ణయం ఆచరణకు సాధ్యం కాదని, కుక్కలను తొలగిస్తే పారిస్‌లో లాగా ఎలుకల సమస్య పెరిగిపోతుందని ఆమె హెచ్చరించారు.ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లోని వీధుల్లో తిరిగే కుక్కలను తక్షణమే తొలగించి, పునరావాస కేంద్రాల్లో ఉంచాలని సోమవారం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశంపై మేనకా గాంధీ స్పందిస్తూ, ఇది ఆర్థికంగా సాధ్యం కాదని, పర్యావరణ సమతుల్యతకు తీవ్ర హాని కలిగిస్తుందని విమర్శించారు. ఈ చర్య వల్ల ఊహించని పరిణామాలు ఎదురవుతాయని ఆమె అభిప్రాయపడ్డారు.కుక్కలు ఒక ప్రాంతంలో లేకపోతే, ఆ ఖాళీని భర్తీ చేయడానికి కొత్తవి వస్తాయని ఆమె అన్నారు. “ఢిల్లీ నుంచి కుక్కలను తొలగిస్తే, 48 గంటల్లోనే ఘజియాబాద్, ఫరీదాబాద్ నుంచి మూడు లక్షల కుక్కలు ఆహారం కోసం ఇక్కడికి వస్తాయి. కుక్కలు లేకపోతే కోతులు రోడ్లపైకి వస్తాయి. ఇది నేను నా సొంత ఇంటి వద్దే చూశాను” అని ఆమె వివరించారు.తన వాదనకు బలం చేకూరుస్తూ ఆమె 1880లలో పారిస్‌లో జరిగిన ఘటనను గుర్తుచేశారు. “అప్పట్లో పారిస్‌లో కుక్కలు, పిల్లులను తొలగించినప్పుడు, నగరంలో ఎలుకల బెడద విపరీతంగా పెరిగిపోయింది” అని తెలిపారు. వీధికుక్కలు సహజంగా ఎలుకలను నియంత్రించే జీవులని ఆమె పేర్కొన్నారు.పారిస్ చారిత్రక తప్పిదం: కుక్కలను చంపితే.. ఎలుకలు పెరిగిపోయాయి!నగరాన్ని ఆధునికంగా, పరిశుభ్రంగా మార్చాలన్న సదుద్దేశంతో తీసుకున్న ఒక నిర్ణయం ఎలా బెడిసికొడుతుందో చెప్పడానికి 1880ల నాటి పారిస్ నగర చరిత ఒక ఉదాహరణ.